ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
భద్రాద్రి కొత్తగూడెం
16
గురువారం 17 ఆగస్టు 2017



ఇలా ఎన్నిసార్లు?

- కడుతున్నారు.. కూల్చుతున్నారు
- పిల్లర్ల నిర్మాణాల్లో వెలుగు చూస్తున్న లోపాలు
- ఎన్‌హెచ్ ఉన్నతాధికారుల అసంతృప్తి
- ఇదీ భద్రాద్రి రెండో వారధి పనుల తీరు



నాణ్యతాలోపాలు వెలుగుచూడటంతో పిల్లర్‌ను కూల్చేస్తున్న దృశ్యం

కడుతున్నారు. కూల్చుతున్నారు. ఓ పద్ధతి లేదు. ప్రణాళికా లేదు. ఉన్నతాధికారులు మందలించినా.. మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినా పట్టింపులేదు. ఎప్పుడో పూర్తి చేయాల్సిన పనులను కొనసా..గిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో నాణ్యత నేతిబీర చందమనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదీ భద్రాద్రి రెండో వారధి పనులు జరుగుతున్న తీరు.. కాగా నాణ్యత లోపాలు వెలుగు చూడటంతో బుధవారం ఓ పిల్లర్‌ను కూల్చేశారు.

-భద్రాచలం

7

శౌచనీయం?

- మరుగుదొడ్ల నిర్మాణం సరే..
- బిల్లుల మంజూరు ఎప్పుడో?
- కార్యాలయాల చుట్టూ లబ్ధిదారుల ప్రదక్షిణలు
- అధికారుల తీరుపై ఆగ్రహం

పక్క చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు కె.మహాలక్ష్మి. ఊరు బూర్గంపాడు మండలంలోని మోరంపల్లిబంజర. ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని అధికారులు చెప్పడంతో రెండేళ్లక్రితం మరుగుదొడ్డి నిర్మించుకొన్నారు. ఇందుకు బయట నూటికి రూ.రెండు వడ్డీ చొప్పున రూ.18వేలు అప్పు తెచ్చారు. బిల్లులు జమ అవుతాయనే ఉద్దేశంతో బ్యాంకులో వ్యక్తిగత ఖాతా కూడా తీసుకొన్నారు. డబ్బులు వస్తాయని చెప్పిన అధికారులు పత్తా లేరు. కార్యాలయాలకు వెళ్తే పట్టించుకునే నాథుడే కరవయ్యారు. ఇదీ మహాలక్ష్మిదే కాదు. జిల్లావ్యాప్తంగా అంతటా ఇదే పరిస్థితి. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఊదరగొడుతున్న అధికారులు.. బిల్లుల విషయానికి వచ్చేసరికి మిన్నకుంటుండటంపై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

-బూర్గంపాడు/ఇల్లెందుటౌన్



11

నేడు ఖమ్మంలో పైసా వసూల్
ఆడియో ఆవిష్కరణ

తరలిరానున్న తారాగణం 16





ఎర్రంపాడుకు చెందిన గర్భిణిని వైద్యం కోసం జడ్డీద్వారా వైద్యశాలకు తీసుకెళ్తున్న దృశ్యం (ఫైల్)

ఎన్నాళ్లీ 'దారి'ద్ర్యం!

- రోగమొస్తే జడ్డీలే దిక్కు
- రహదారుల నిర్మాణంలో సర్కారు నిర్లక్ష్యం
- బిక్కుబిక్కుమంటున్న గిరిజనులు
- ఇదీ మన్యంలో పరిస్థితి

11

పట్టపగలే.. కొట్టి చంపారు



భాస్కర్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

- ఎన్డీ చంద్రన్న వర్గం చేతిలో టీడీపీ కార్యకర్త రాయల భాస్కర్ హత్య
- గొత్తికోయలతో పోడు వివాదాలే కారణం
- పాల్వంచ మండలం నర్సంపేటలో కలకలం 6
- మృతదేహాన్ని పరిశీలించిన ఎస్పీ.. భారీగా బలగాల మోహరింపు

దసరా తర్వాత
మరో ఉద్యమం

ఏఐవైఎఫ్ నిరుద్యోగ సదస్సులో జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం 16

అచుతాపురం అటవీ రేంజర్ సస్పెన్షన్

- జెండావందనాన్ని నిర్వహించకుండా మద్యం తాగిన ఫలితం
- ఉన్నతాధికారుల ఉత్తర్వులు
- వరంగల్ అధికారి నాగినిభానుకు ఇన్‌చార్జ్ బాధ్యతలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

6

ఆదాయంగా పరిగణించే జీతభత్యాలు

బోనకల్: పే, డీఏ, హెచ్ఆర్ఏ, ఐఆర్, సీసీఏ అలవెన్సులు, మెడికల్ అలవెన్సులు, అదనపు అలవెన్స్, సరెండర్ సెలవు, జీతం, పీఆర్సీ బకాయిలు, స్టెప్ అప్ ఎరియర్స్, సెలవు కాలం జీతంను ఆదాయంగా పరిగణిస్తారు. పదవీ విరమణ తరువాత పొందే జీపీఎఫ్/జీఐఎస్/టీఎస్.జీఎల్ఐల నుంచి పొందే సొమ్ము, నగదుగా మార్చుకున్న సంపాదిత సెలవులు, అర్ధజీతపు సెలవులపై వచ్చిన సొమ్ము, ఎల్టీసీపై పొందిన సొమ్ము ఆదాయంగా పరిగణించరాదు. సెక్షన్ 10(13ఎ) ప్రకారం ఇంటి అద్దె అలవెన్స్ నెలకు రూ.మూడు వేలు (సంవత్సరానికి సరాసరి 36వేలు)కన్నా ఎక్కువ మొత్తం పొందుతున్నవారు మొత్తం హెచ్ఆర్ఏ మినహాయింపు పొందాలంటే రశీదు డీడీవోకు సమర్పించాలి. చెల్లిస్తున్న



ఇంటిఅద్దె ఒక లక్ష దాటిన పక్షంలో ఇంటియాజమాని పాన్‌నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. సొంత ఇంట్లో ఉంటున్న వారికి హెచ్ఆర్ఏ మినహాయింపు వర్తించదు.

గిరిజనుల ఇలవేల్పు పెద్దమ్మతల్లి

శుక్ర, ఆదివారాల్లో ప్రత్యేక పూజలు

చంద్రుగొండ: గిరిజనుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి భక్తుల కొంగు బంగారంగా పూజలందుకుంటోంది. మంగయ్య బంజరు గ్రామ శివారులో ప్రతిష్ఠించిన పెద్దమ్మతల్లి భక్తుల పూజలందుకుంటోంది. గిరిజనుల సంప్రదాయ రీతిలో ఆషాఢం, శ్రావణ మాసాల్లో పెద్దమ్మతల్లికి బోనా లెత్తి మొక్కులు తీర్చుకుంటారు. ప్రతి శుక్ర, ఆదివారాల్లో భక్తులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేస్తుంటారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ లక్ష్మీ, భోజ్యా నాయక్ దంపతులు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. రూ.50లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఆలయాన్ని నిర్మించేందుకు డిప్యూటీ చైర్‌పర్సన్ గడిపెల్లి కవితతో ఆలయ



నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. గిరిజనుల ఆరాధ్య దైవంగా గిరిజనులు అధిక సంఖ్యలో పెద్దమ్మతల్లిని కొలుస్తుంటారు.

ప్రజలకు ధైర్యం కల్పించేందుకే

పోలీసునయ్యా

జెంగిలి ఆంజనేయులు,
సబ్ ఇన్‌స్పెక్టర్, ఎర్రుపాలెం, ఖమ్మం జిల్లా



ఇంటర్వ్యూ Interview

రైతు కుటుంబాలతో ప్రశాంతంగా ఉండే పల్లెలో ఉన్నట్టుండి అలజడి రేగింది. బయటికి వెళ్లడానికి గ్రామస్థులు జంకేవారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడు జరిగిన పలు సంఘటనలు ఆ యువకుడికో లక్ష్యాన్ని నిర్దేశించాయి. దాంతో ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించేలా, వారిలో చైతన్యం కలిగించాలనుకున్నాడో యువకుడు. దీనికి తోడు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం తోడవడంతో పోలీస్ శాఖలో ఎస్ఐగా ఉద్యోగం సాధించాడు ఎర్రుపాలెం ఎస్ఐ ఆంజనేయులు. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ ముచ్చట మీకోసం..

ఎర్రుపాలెం

రాజకీయ కుటుంబం

కరీంనగర్ జిల్లా కమాన్‌పూర్ మండలం నాగారం మా సొంతూరు. తల్లిదండ్రులు లక్ష్మి, కొమరయ్య. మా నాన్న పంచాయతీ ప్రెసిడెంటుగా పలు మార్లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాకు అక్క, చెల్లి ఉన్నారు. అక్క ఎంపీటీసీ సభ్యురాలిగా పనిచేశారు. చెల్లి డాక్టర్. అమ్మా నాన్నలు, గురువులు నాకు ఆదర్శం

ఉన్నత చదువులు..

ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ చేసిన నేను మా గ్రామంతో పాటు పరిసర గ్రామాల్లో నక్సల్స్ ప్రభావాన్ని గమనించారు. వారి తీరుకు ప్రజలు బలవడాన్ని సహించలేదు. అమాయకులు ఇబ్బందులు పడొద్దకున్నా. ప్రజలకు ధైర్యంగా ఉండలనుకున్నా. ఇందుకు సరైన వేదిక పోలీస్‌శాఖే అనుకున్నా.

ఒత్తిళ్లకు తలొగ్గను..

పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో నేను పనిచేసినంత కాలం రాజకీయ పార్టీ నాయకులకు, ప్రలోబాలకు తలొగ్గను. నిరక్ష్యరాసులైన పేదలకు పోలీస్ శాఖ ద్వారా వారికి న్యాయం జరిగేలా చూడటమే నా లక్ష్యం.

మెదటి పోస్టింగ్ ఎర్రుపాలెం..

నేను 2015 బ్యాచ్‌లో ఉద్యోగంలో చేరా. శిక్షణానంతరం ట్రైనీ ఎస్ఐగా బోనకల్‌లో చేసి ఎస్ఐగా ఎర్రుపాలెంలో పోస్టింగ్ పొందాను. ఇక్కడి ప్రజలు, వాతావరణం చాలాబాగుంది. యువకులు సమయాన్ని వృథా చేయకుండా నిర్ణీత లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలి. విజయానికి అడ్డదారులు లేవనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

అలలపై అలవోకగా..

చేపల వేటలో అతివలు
పాలేరు జలాశయంలో మీనాల శికారు



రేణుక



బుల్లెమ్మ

పాలేరు జలాశయం.. 23 అడుగుల లోతు.. ఎగిసిపడే అలలు.. వీటినేమీ లెక్క చేయకుండా తెప్పలపై చేపల, రొయ్యల వేట సాగిస్తూ అబ్బురపరుస్తున్నారు ఇక్కడి మత్స్యకారిణులు. ఎక్కడైనా పురుషులు మాత్రమే చేపలు పడతారు. పట్టిన చేపలు విక్రయిస్తుంటారు మహిళలు. కానీ కుటుంబానికి ఆసరాగా చేపలు పడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు మహిళలు. ఎంతో ధైర్యంతో, ఈత నైపుణ్యంతో పురుషులతో దీటుగా పాలేరు జలాశయంలో చేపలు, రొయ్యలు పడుతున్నారు. చేపల శికారు అంటే తమకు ఎలాంటి భయం లేదని చెపుతున్న అతివల ధైర్యంపై ప్రత్యేక కథనం..

- కూసుమంచి

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలానికి చెందిన మహిళలు చేపల వేటనే వృత్తిగా ములుచుకుని జీవిస్తున్నారు. కనీసం ఇల్లు కూడా లేకపోవడంతో తల్లితండ్రుల సహాయంతో కుటుంబాన్ని ఈడ్చుకుస్తున్నారు. పెద్ద పెద్ద అలల నడుమ లోతైన చెరువులో చేపలు పట్టడం అంటే అంత తేలికేంకాదు. ఒక్కోసారి గాలిదుమారంలో తెప్ప తలకిందులైనా, పట్టు తప్పినా జీవితంపై ఆశ వదులుకోవడమే. అయినప్పటికీ తప్పని పరిస్థితి. వారికి మత్స్యకార సొసైటీలో కనీసం సభ్యత్వం లేదు. ఏదైనా జరిగితే పిల్లలకు దిక్కు కూడా లేదు.

మహిళలదే కీలకపాత్ర

పాలేరు జలాశయంలో చేపల షికారులో మహిళలదే కీలకపాత్రగా ఉంటుంది. మే నెల నుంచి ఐదు నెలలపాటు సాగే చేపల, రొయ్యల వేటలో మహిళలు ముఖ్యభూమిక పోషిస్తుంటారు. సుమారు 1200 కుటుంబాలు పాలేరు జలాశయం ఆధారంగా జీవనం సాగిస్తుంటారు. ఈక్రమంలో పురుషులు కేవలం చేపల, రొయ్యల వేట సాగించి పట్టుకుని వచ్చిప్పటికీ వాటిని గ్రేడింగ్ చేయడం, జిహ్వాపరులకు విక్రయించడం వంటివి వారి కుటుంబానికి చెందిన మహిళలే చేస్తుంటారు. అంతేకాకుండా వలలు, తెప్పలు, బుట్టల తయారీలో కీలకపాత్ర వహిస్తుండటం విశేషం. ఇంట్లో కుటుంబ పనులు చేస్తు, బయట తన భర్తకు సంభందించి వృత్తిపరమైన పనుల్లో భాగస్వామిగా పనిచేస్తు బిజీబిజీగా ఉంటారు.



తెప్పపై చేపలుపట్టే బుల్లెమ్మ

పాలేరు గ్రామపంచాయతీ శివారు భోజ్యాతండకు చెందిన పానుగోతు బుల్లెమ్మ పదేళ్ల నుంచి చేపల శికారు చేస్తోంది. గతంలో భర్త దేవాతో కలహాలు రావడంతో ఎర్రగడ్డతండాలో పుట్టింటికి వెళ్లింది. తల్లితండ్రులు మంగ్య, హస్సీకు భారం కావద్దని ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు తండాకు ఆనుకుని ఉండే పాలేరు జలాశయంలో చేపల వేట నేర్చుకుంది. అప్పటినుంచి ఏటా చేపలవేట కాలంలో తెప్పపై జలాశయంలోకి వెళ్లి చేపల, రొయ్యలవేట సాగించి వేటాడిన మత్స్యాలను కాంట్రాక్టర్‌కు అమ్మేది. వచ్చిన ఆదాయంతో కూతురు, కుమారుడుతో కలిసి కుటుంబ జీవనం సాగిస్తు ఉండేది. ఇటీవల పెద్ద మనుషులు పంచాయితీ పెట్టించి భార్యభర్తలను తిరిగి కలపడంతో గత ఏడాది భోజ్యాతండాలో భర్తతో పాటు కాపురముంటోంది. అయినప్పటికి భర్తకూలీ పనులకు వెళుతుండగా, తాను చేపల వేటను మాత్రం కొనసాగిస్తోంది.



సామగ్రి మరమ్మతులో..

వేటకు కావాల్సిన వలలు, గాలాలు, తెప్పలు, బుర్రల మరమ్మతులో మత్స్యకార మగువలు నైపుణ్యం సాధించారు. ఒక్కసారి తెప్పపై వెళ్లివచ్చాక తీసుకు వెళ్లిన సామాగ్రినంతా మళ్లీ ఉపయోగించడానికి సిద్ధం చేసుకుంటారు. నిత్య ఇదే వృత్తి కావడంతో వారి ఇళ్లల్లోనూ చేపకు కావాల్సిన పరికరాలు కన్పిస్తుంటాయి. శికారుకు వెళ్లని రోజుల్లో చిరిగిన వలలకు మరమ్మతులు చేస్తుంటారు.



రొయ్యలు శికారుచేసే రేణుక

నాయకన్‌గూడెం గ్రామానికి చెందిన కాపరబోయిన నర్సయ్య-వెంకటనర్సమ్మకు ఇద్దరు సంతానం. రేణుక పెద్ద కూతురు. 18ఏళ్లక్రితం సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలోని గుడిబండకు చెందిన వీరమల్లు సైదులుకిచ్చి వివాహం చేశారు. కాగా సుమారు అయిదేళ్లక్రితం సైదులు జ్వరంతో చనిపోయాడు. దీంతో పుట్టింటిని ఆశ్రయించింది రేణుక. తల్లితండ్రుల వద్దనే ఉంటు తన పిల్లలను పోషిస్తుంది. వారు కూడ వృద్ధులు కావడం, పేదవారు కావడంతో రేణుక పాలేరు జలాశయంలో చేపల, రొయ్యల శికారు చేస్తుంది. ఏటా అయిదు నెలల పాటు జరిగే చేపల రొయ్యల వేటకు వెళ్తు, మిగిలిన సమయాల్లో వ్యవసాయకూలీ పనులకు వెళుతుంది. 22 అడుగుల నీటిలో ఎగిసిపడే అలల నడుమ ఊగిసలాడే తెప్పపై జంకు లేకుండా ధైర్యంగా చేపలు పట్టడం పట్ల మహిళ ధైర్యానికి గ్రామస్థులు మెచ్చుకుంటున్నారు.

మినీ లోకం



అదేం సాహసం కాదు....
మందు ఎక్కువై డోర్‌తీసి దూకేశాడు!

పామాయిల్ రైతులకు ఊరట

- కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో పెరగనున్న ధర
- ఆయిల్ దిగుమతిపై పన్ను పెంపు
- దేశీయంగా టన్ను రూ. 300పెరిగే అవకాశం

దమ్మపేట: కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పామాయిల్ రైతులకు ఊరటనిస్తోంది. క్రూడ్ ఆయిల్‌పై వేస్తున్న దిగుమతి సుంకాన్ని 7.5 శాతం నుంచి 15 శాతానికి, రిఫైన్డ్ పామాయిల్‌పై 15 నుంచి 25 శాతానికి పెంచింది. ఫలితంగా ఇతర దేశాల నుంచి దిగుమతి అయ్యే పామాయిల్ ధర పెరగనుంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్, రిఫైన్డ్ పామాయిల్ ధర స్థిరంగా ఉంటే రైతులు పండించే పామాయిల్ పండ్ల గెలల ధర సుమారు రూ.మూడువందల వరకు పెరగవచ్చని ఆయిల్ ఫెడ్ అధికారుల అంచనా వేస్తున్నారు. సుంకం పెంపుతో పామాయిల్ రిఫైన్డ్ పరిశ్రమ యాజమాన్యాలకు లబ్ధి చేకూరనుంది. ఈ సంవత్సరం ఏప్రిల్‌లో టన్ను పామాయిల్ గెలల ధర రూ.8788 ఉండగా, ఈ ధర దిగజారుతూ ఆగస్టులో 7095కు చేరింది. పంట దిగుబడి అధికంగా వచ్చే జూన్ నుంచి అక్టోబర్ నెలల్లో పామాయిల్ ధర ఏటా పతనమవుతోంది. ఈ నేపథ్యంలో మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎంఐఎస్) ఇవ్వాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కర్ణాటక, గోవా రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు పామాయిల్‌కు ఎంఐఎస్ అమలు చేస్తున్నాయని, ఈ తరహాలోనే తమకు ఇవ్వాలని ఈప్రాంత రైతులు మంత్రి తుమ్మలను విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల విజ్ఞప్తికి సానుకూలంగా వున్న తుమ్మల కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీలను కలసి చర్చించారు. తుమ్మల కృషితో దిగుమతి సుంకాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంది. దిగుమతి సుంకం పెంపుతో దేశియంగా వుత్పత్తి అవుతున్న పామాయిల్ ధర పెరగనుంది. పామాయిల్ ధర పెరిగితే రైతులకు పామాయిల్ పండ్ల గెలల ధర పెరగనుంది.



అప్పారావుపేట కర్మాగారంలో పామాయిల్ గెలలు

సగటు ఓఈఆర్‌పై ధర నిర్ణయం

నవంబర్ 1వ తేదీ నుంచి అక్టోబర్ 31 కాలాన్ని ఆయిల్ సంవత్సరం అంటారు. ఆయిల్ సంవత్సరంలో వచ్చిన ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేట్ (ఓఈఆర్) సగటును లెక్కించి . ఫార్ములాను నిర్ణయిస్తారు. ప్రస్తుతం పామాయిల్ రైతులకు 13.51శాతం ఆయిల్ రికవరీపై ధరను చెల్లిస్తున్నారు. గత ఏడాది వరకు తెలంగాణాల్లో అశ్వారావుపేటలో మాత్రమే పామాయిల్ కర్మాగారం వుండేది. ఈ ఏడాది జూన్ నుంచి తెలంగాణాల్లో రెండో కర్మాగారమైన అప్పారావుపేటలో ఉత్పత్తి ప్రారంభమైంది. అప్పారావుపేట కర్మాగారంలో సగటున సుమారు 18శాతం ఆయిల్ రికవరీ వస్తోంది. గత సంవత్సరం అశ్వారావుపేట కర్మాగారంలో 17.96 ఆయిల్ రికవరీ గత ఏడాది సగటుగా నిర్ణయించి 13.51 శాతంపై రైతులకు పామాయిల్ గెలల ధర చెల్లించాలని ఆయిల్‌ఫెడ్ నిర్ణయించింది. ఈపద్ధతిలో సీజన్ పూర్తయ్యాక ధర పెరిగే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

‘వన్యప్రాణులను పెంపొందించాలి’

కరకగూడెం: వన్యప్రాణులను పెంపొందించాలని హరితహారం మొక్కలను కనురెప్పలలా కాపాడాలని ఫారెస్టు కన్జర్వేటర్ రాజారావు తెలిపారు. బుధవారం కరకగూడెం మండల పరిధిలోని రేగళ్ల గ్రామ పరిధిలోని కిన్నెరసాని అటవీ రేంజిలో వన్యప్రాణులు తిరిగే ప్రదేశాలను పర్యటించారు. మొక్కలను పర్యవేక్షించారు. అనంతరం రేగళ్ల రేంజీ కార్యాలయం సందర్శించిన సీసీఎఫ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వన్య ప్రాణులను రక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఎయిడ్స్, లెప్రసీ కంట్రోల్ ప్రోగ్రాం అధికారిగా నరేష్

భద్రాచలం: జిల్లా ఎయిడ్స్, లెప్రసీ కంట్రోల్ ప్రోగ్రాం అదికారిగా జి.నరేష్ నియమితులయ్యారు. నరేష్ పర్ణశాల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. డీఎంహెచ్‌వో దయానంద స్వామి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఆళ్లపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ బి.చిన్ని కృష్ణ గతంలో జిల్లా ప్రోగ్రాం అధికారిగా పనిచేశారు. నరేష్ పూర్తి అదనపు బాధ్యతల్లో పనిచేయనున్నారు.

పోయిరా నేస్తమా..

- డాక్టర్ విజయ్‌కుమార్‌కు కన్నీటి వీడ్కోలు
- అంతిమ యాత్రలో పలువురు నేతలు
- విలపించిన జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ మురళి
- నివాళులర్పించిన భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ అంబర్ కిషోర్‌ఝా

కొత్తగూడెంటౌన్: ప్రముఖ వైద్యుడు మద్దికాయల విజయ్‌కుమార్, డాక్టర్ ఝాన్సీ తల్లి సావిత్రీబాయ్ అంతిమయాత్ర కన్నీటి వీడ్కోలుతో బుధవారం సాగింది. కడసారి వీడ్కోలు పలికేందుకు పలుపార్టీల నేతలు, ప్రముఖులు తరలివచ్చారు.ఎందరికో ప్రాణం నిలిపిన విజయ్‌కుమార్ భౌతికఖాయాన్ని సందర్శించేందుకు కొత్తగూడెం హర్షమెటర్నటీ ఆస్పత్రివద్ద ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారు. అయితే డాక్టర్ విజయ్ కుమార్ తండ్రి ఓంకార్ కమ్యూనిస్టు యోధుడుగా సుపరిచితుడు. విజయ్‌కుమార్ పార్థీవ దేహంపై నర్సంపేటనుంచి వచ్చిన నాయకులు ఎంసీపీఐ జెండాను కప్పి నివాళులర్పించారు. ఉదయం 10 గంటలకు అంతిమ యాత్ర ఆయన స్వగృహం నుంచి ప్రారంభమై కొత్తగూడెం పట్టణంలో కొనసాగింది. ఈ అంతిమ యాత్రలో కాంగ్రెస్ పార్టీనుంచి మాజీమంత్రి వనమా వెంకటేశ్వరావు, సీపీఐనుంచి మాజీ ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, గుమ్మడి నర్సయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాష,ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝా పాల్గొని డాక్టర్ విజయ్‌కుమార్ భౌతికఖాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. విజయ్‌కుమార్ వైద్యశాఖకు తీరనిలోటని ఐఎంఏ వైద్యులు కన్నీటి పర్యంతమయ్యారు.



విజయ్‌కుమార్, సావిత్రి అంతిమ యాత్ర



విలపిస్తున్న కలెక్టర్ ఆకునూరి మురళి

బోరున విలపించిన కలెక్టర్ మురళి

ఏళ్లతరబడి పంచుకున్న స్నేహం ఇక లేదు... మమ్మువీడి పోతున్న బాధను మిగిల్చావు...పరలోకంలో నీవున్న నీ స్నేహం మామదినిండా నిత్యం ఉంటుందని డాక్టర్ విజయ్‌కుమార్,ఝాన్సీ అత్యంత సన్నితుడు ప్రాణమిత్రుడైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి బోరున విలపించారు. విజయ్‌కుమార్ అంత్యక్రియలకు హాజరైన ఆయన భౌతిక కాయాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. కొత్తగూడెంలో వీరి స్నేహబంధం ముప్పైఏళ్లుగా పెన వేసుకుంది.

మెన్న స్వాతంత్ర్య వేడుకలకు దూరం..
నిన్న సమయానికి ముందే మూత

- అస్తవ్యస్తంగా కొమ్మనాపల్లి పాఠశాల
- షోకాజ్ జారీ చేసిన ఎంఈఓ

దుమ్ముగూడెం:మెన్న స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు జరగలేదు. దూరం.... నిన్న నిర్ణీత సమయానికి ముందే పాఠశాల మూసివేశారు. ఇక్కడి ఉపాధ్యాయులు ఇష్టానుసారం విధులకు వస్తుండటంతో మండలంలోని కొమ్మనాపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పని తీరు అస్తవ్యస్తంగా మారింది. హెచ్‌ఎం ధరావత్ బస్సీలాల్ ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా మంగళవారం బడికి గైర్హాజరవడంతో స్వతంత్ర్య దినోత్సవం జరగలేదనే విషయం బుధవారం ‘ఆంధ్రజ్యోతి’లో కథనం ప్రచురితమవటం తెలిసిందే. ఈనెల పన్నెండు నుంచి నాలుగు రోజుల వరుస శెలవుల అనంతరం బుధవారం హెచ్‌ఎం హాజరు కాలేదు. దీంతో సీఆర్‌పీ రామలక్ష్మి పాఠశాలను తెరిచారు. కేవలం మధ్యాహ్నం పన్నెండు గంటల వరకే పాఠశాల నిర్వహించగా, మధ్యాహ్న భోజనాల అనంతరం పాఠశాలకు తాళం వేశారు. దీంతో హాజరైన ఆరుగురు విద్యార్థులు బడి సమయం ముగియక ముందే ఇళ్లకు వెళ్లారు. మధ్యాహ్నం నాలుగు గంటల వరకు నడవాల్సిన పాఠశాల అర్ధాంతరంగా మూసివేయటంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఎంఈవో విచారణ

పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వాహణ విషయమై ఎంఈఓ సమ్మయ్య బుధవారం కొమ్మనాపల్లిలో విచారణ జరిపారు. హెచ్‌ఎం సమయపాలన పాటించరని, నిర్ణీత సమయానికి ముందేపాఠశాలను మూసివేస్తారని స్థానికులు కణితి రామకృష్ణ, సత్యనారాయణ ఎంఈఓకు వివరించారు. ఈ విషయమై హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసు జారీచేశారు.



సమయానికి ముందే మూసివేసిన కొమ్మనాపల్లి పాఠశాల

తప్పించే యత్నాలు ముమ్మరం?

మొక్కుబడి షోకాజ్ నోటీసుతో చర్యలు లేకుండా చూడాలని ఎంఈఓపై కొందరు నాయకులు ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. సంబందిత నాయకులు ఎంఈవో ఇంటికి రాయబారాలు నడుపుతున్నట్లు తెలుస్తోంది. అవసరమైతే డీఈఓతో మాట్లాడి ఎటువంటి చర్యలు లేకుండా చూస్తాం.....హెచ్‌ఎంకు అనుకూలంగా నివేదిక ఇవ్వాలని సదరు నాయకులు ఎంఈఓపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నట్లు సమాచారం.

డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని తహసీల్దారుకు వినతి

అశ్వాపురం: జాతీయ జనాభారిజిష్టర్(ఎన్‌పీఆర్) సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్‌లు ఇప్పించాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దారు విజయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన తహసీల్దార్ రెండు రోజుల్లో సర్టిఫికెట్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.రాజారావు, ఎం.రాజులు, నాయకులు ఎం.సత్యనారాయణ, డి.కోట్యా, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర — నక్షత్రం
- సీతారామ — ఫిదా

మణుగూరు మండల అధికారుల సమాచారం

తహసీల్దార్	:	9849 906092
ఎంపీడీవో	:	9440 906948
ఎంఈవో	:	9440 890114
వ్యవసాయాధికారి	:	7288 894259
డీఎస్పీ	:	9440 795326
సీఐ	:	9440 795327
ఎక్సైజ్ సీఐ	:	9440 902685
విద్యుత్ ఏడీఈ	:	9440 811536
విద్యుత్ ఏఈ	:	9440 811555
ఇరిగేషన్ ఏఈ	:	9701 362564
పీఆర్ ఏఈ	:	9492 960748
టెలికం ఏఈ	:	9440 326999
వైద్యాధికారి	:	9550 791319
పశువైద్యాధికారి	:	9866 341589
ఆర్టీసీ డీఎం	:	7382 825963
ఐకేపీ ఏపీఎం	:	9704 789728

'పేరంటాళ్లచెరువు' రైతుల ఆందోళన

● వరినార్లు ఎండిపోతున్నాయని ఆవేదన ● అధికారులు పట్టించుకోవాలని వేడుకోలు

మణుగూరు: వరినార్లు ఎండిపోతున్నాయి... తూము పనులు పూర్తి చేయక పోవడం వల్ల నాట్లు వేసే అవకాశం లేదు... సమయం దాటి పోతోందంటూ.. పేరంటాళ్ల చెరువు ఆయకట్టు రైతులు బుధవారం చెరువు వద్ద ఆందోళనకు దిగారు. పేరంటాళ్ల చెరువు అభివృద్ధి పనులకు మిషన్ కాకతీయ పథకంలో భాగంగా ట్రిబుల్ ఆర్ నిధులు రూ.1.04 కోట్లతో ఎనిమిది నెలల క్రితం పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగానే పేరంటాళ్ల చెరువు ఎడమ కాల్వ తూము షెట్టర్ పని చేయక పోవడంతో.. అక్కడ నూతన నిర్మాణ పనులు మొదలు పెట్టి సుమారు 45 రోజులు దాటుతోంది. 20 రోజుల్లో పనులు పూర్తి చేసి అప్పగిస్తానన్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇప్పటికీ పనులు పూర్తి కాలేదు. దీంతో చెరువు నిండా నీరున్నా.. పొలాలకు చుక్కనీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ కాల్వ కింద సుమారు వెయ్యి ఎకరాల్లో వరి సాగు చేసే రైతులు వరి నార్లు పోసుకున్నారు. పనులు పూర్తి కాక, నీరందక నార్లు ఎండిపోతున్నాయి. నాట్లు వేసేందుకు సమయం దాటిపోతోంది. కానీ కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడం లేదు. దీంతో కాంట్రాక్టర్, అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో కనీసం నార్లకైనా నీరిచ్చేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. తూము షెట్టర్ లేపేందుకు ప్రయత్నించగా.. వర్షపు నీరు చేరి ఉండటంతో అది కూడా సాధ్యం కాలేదు. చేపట్టిన పనులు కూడా నాసిరకంగా ఉన్నాయని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై కాంట్రాక్టర్, అధికారులు వచ్చి సమాధానం చెప్పాలంటూ.. చెరువు వద్ద బైఠాయించారు. ఈ విషయం తెలుసుకున్న ఐబి ఏఈ రమేష్ సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. తూము వద్ద ఉన్న నీరును ఇంజన్లతో తోడించైనా వరినార్లకు నీరిస్తామని సర్ధిచెప్పారు. అయినా రైతులు శాంతించక పోవడంతో సదరు కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి వెంటనే పనులు పూర్తి చేయకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. దీంతో రైతులు కొంత శాంతించి.. తూము ఎదుట నీరు తొలగించే ప్రయత్నాల్లో పడ్డారు. నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఆందోళన కార్యక్రమంలో ఆయకట్టు రైతులు బాడిశ నాగేశ్వరరావు, జహీరుద్దీన్, నాలి నర్సింహారావు, మడి నర్సింహారావు, తంతరపల్లి శేఖర్, వెంకటేశ్వర్లు, శోభన్‌లతో సహా సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు.


తూము షెట్టర్‌ను లేపేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యం


తూము వద్ద ఆందోళనకు దిగిన ఆయకట్టు రైతులు

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే
రమేష్, ఐబీ ఏఈ

రైతుల ఆరోపణలపై ఐబీ ఏఈ రమేష్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరింది. ఆయన ఈ విధంగా స్పందించారు. ఎడమ కాల్వ పనులను 20 రోజుల్లో పూర్తి చేస్తానని కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టాడు. కానీ పనుల పట్ల కొంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల సమయానికి పూర్తి కాలేదు. వెంటనే పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించాము. త్వరితగతిన పనులు పూర్తి కాకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాము. ఈ విషయాన్ని కాంట్రాక్టర్‌కు సైతం తెలియజేశాము.

'ఉపాధి' వేతనాలు చెల్లించాలని వినతి


వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

మణుగూరు: ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీపీఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నైనారపు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధి కూలీలు ఐదు నెలల క్రితం ఇంకుడు గుంతలు, మరగుదొడ్లు పనులు నిర్వహించగా వాటికి సంబంధించిన బిల్లులను నేటి వరకు చెల్లించలేదన్నారు. వేతనాలు రాక సుమారు మూడు వేల మంది కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సుమారు 15 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటిని వెంటనే విడుదల చేసి.. కూలీలకు వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాగమణి, సాహెదా, పద్మ, సావిత్రి, నవీంద్ర,లక్ష్మి, సుధీర్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మణుగూరు: మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం పక్కనే ఆర్‌ఏఐడీ నిధులు రూ.50 లక్షలు వెచ్చించి నిర్మించిన అదనపు గదుల భవన సముదాయాన్ని బుధవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. గదులను, సామాగ్రిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. పేద విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ ఎన్నో చర్యలు చేపడుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు చిడెం అంజమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు పాల్వంచ దుర్గ, సర్పంచ్ బచ్చల భారతి, ఎంపీటీసీ సభ్యుడు జోగా సార య్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న, ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచన, టీఆర్ఎస్ నాయకులు వలసాల వెంకటరామారావు, నాగకృష్ణ, రాజేష్, కుర్రి నాగేశ్వరరావు, కుంజా నాగేశ్వరరావు, రాంబాబు, మేడ నాగేశ్వరరావు, బత్తుల శ్రీను, తహసీల్దార్ నాగప్రసాద్, ఎంపీడీవో పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. తద్వారా పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం శివలింగాపురం సాయిరాం ఫంక్షన్ హాల్‌లో జరిగిన టీఆర్ఎస్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటరామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు నాగకృష్ణ, తిరుమలేష్, అబ్దుల్లా, రెడ్డి లక్ష్మి, ముత్యం బాబు, రాజేష్, నాగేశ్వరరావు, వెంకటప్పయ్య పాల్గొన్నారు.


భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం

రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుండాల: ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు అర్హులైన వారు దరఖాస్తుచేసుకోవాలని, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ కోరారు. గుండాల మండలానికి 60 యూనిట్లు, ఆళ్లపల్లి మండలానికి 40 యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు. ఆధార్, కుల సర్టిఫికెట్లను జత చేయాలన్నారు.

గాలి బీభత్సం

● విరిగి పడిన వక్షం ● త్రుటిలో తప్పిన ప్రమాదం

కరకగూడెం: కరకగూడెం మండలంలో బుధవారం సాయంత్రం గాలి బీభత్సం సృష్టించింది. ప్రధాన రహదారి పక్కన ఉన్న వృక్షం వేర్లత సహ నేలకూలింది. దాంతో పాటు విద్యుత్ తీగలు సైతం నేలవాలాయి. ప్రజలు అప్రమత్తమై విద్యుత్తు సిబ్బంది సమాచారం అందించడంతో సరఫరా నిలిపివేశారు. దీంతో ప్రమాదం తప్పింది. గ్రామస్తులు చెట్టు తొలగించే ప్రయత్నం చేశారు.


నేలవాలిన మహా వృక్షం

'పేదలకు అన్యాయం చేయొద్దు'

దుమ్ముగూడెం: భూసర్వే పేరిట ఏజన్సీలోని పేద గిరిజన, గిరిజనేతర రైతులకు అన్యాయం చేయొద్దని తెలుగుదేశం మండల అధ్యక్షుడు దామోదరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. సర్వేల పేరిట దొంగపట్టాలు సృష్టించడానికి తావివ్వకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సీతారామారావు, తారామారావు, కె.పద్మ, ఆర్.సుజాత, సమ్మక్క, అనీల్ పాల్గొన్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ ఫిదా
- విజయభాస్కర్ మాయామాల్
- గోపాలకృష్ణ గౌతమ్ నంద
- శివం (సారపాక) ఫిదా

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	: 7680026361
ఎంపీడీఓ	: 9440906956
ఎస్ఐ	: 9440795307
ఎంఈఓ	: 9912170410
రేంజిఅధికారి	: 9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	: 9440811554
మండల ఏఓ	: 7288894265
పీఆర్ జేఈ	: 9440564966
ఈఓఆర్డీ	: 9492091891
ఎక్సైజు సీఐ	: 9440902683
వెటర్నరీ వైద్యుడు	: 9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	: 9989027131
నరసాపురం పీహెచ్‌సీ	: 8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	: 9963300896
తాలిపేరు డీఈ	: 7075238444
ఇరిగేషన్ ఏఈ	: 9100040649
టెలికాం ఏఈ	: 9441558855

ఇసుక అనుమతులకు 'బ్రేక్'

తహసీల్దార్రే కారణమన్న ఆరోపణలు ● నిలిచిన అభివృద్ధి పనులు ● ప్రజాప్రతినిధుల ఆగ్రహం



ఎడ్లబండ్లతో తెచ్చుకున్న ఇసుక

భద్రాచలంటౌన్, బూర్గంపాడు: భద్రాచలం రెవిన్యూ డివిజన్ పరిధిలోని బూర్గంపాడు తహసీల్దారు కార్యాలయం మరోసారి వివాదాలకు కేంద్రమైంది. తహసీల్దారుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కేవీ శ్రీనివాసరావు వ్యవహార శైలిపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమతో సమన్వయం చేసుకోవడం లేదంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇసుకకు అనుమతి ఇవ్వకపోవడంతో అత్యవసర అవసరాలు ఉన్న ప్రజలు ఎడ్లబండ్లతో తెచ్చుకుంటున్నారు. తమ ఇసుక అవసరాలను అధికారులు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలావుండగా తహసీల్దార్ వైఖరిని నిరసిస్తూ.. ప్రజాప్రతినిధులు గురువార తహసీల్దార్ కార్యాలయా ముట్టడించనున్నారు.

ఇసుక అనుమతులపై..

బూర్గంపాడు మండలంలో టీఎఫ్‌సీ కింద ఇప్పటికే రూ.2.30 కోట్లు నిధులు మంజూరయ్యాయి. మం డలంలోని తొమ్మిది గ్రామపంచాయతీలకు జనరల్ ఫండ్ ద్వారా వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. మండలంలో 500 మరుగుదొడ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. కాగా ఈ అభివృద్ధి పనులకు ఇసుక ఎంతో అవసరం ఉంది. అయితే తహసీల్దారు కేవీ శ్రీనివాసరావు ఇసుక అనుమతులకు నిరాకరిస్తున్నారని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్‌లు, తహసీల్దారుకు పలుదఫాలుగా ఇసుకపై అనుమతులు ఇవ్వాలని వినతిపత్రాలను సైతం సమర్పించారు. ఈ క్రమంలో తహసీల్దారు ఇసుక అనుమతులపై నోరు మెదపకపోవడం వివాదాలకు దారి తీసింది. ఈ నేపధ్యంలోనే ఇటీవల జరిగిన బూర్గంపాడు మండలపరిషత్ సమావేశంలో ప్రజాప్రతినిధులు తహసీల్దారు వ్యవహారశైలిని నిరసించారు. నాలుగు గంటలపాటు ధర్నా నిర్వహించారు. తహసీల్దారు వల్ల మండలంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని సర్పంచ్‌లు సమావేశంలో బైఠాయించారు. ఇంత జరుగుతున్నా తహసీల్దార్ స్పందించడం లేదని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

'వాష్'కు అనుమతులు ఎలా వచ్చాయి..?

సర్పంచ్‌లు అభివృద్ధి పనులకు ఇసుక అవసరమని గ్రామ పంచాయతీలో సమావేశాలు నిర్వహించి తీర్మానాల కాపీలు సైతం తహసీల్దార్‌కు ఇసుక కావాలని వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోని తహసీల్దారు ఐటీసీకి చెందిన ఎన్జీవో సంస్థ వాష్ సంస్థకు ఇసుక అనుమతులు ఇవ్వడంపై శుక్రవారం జరిగిన సమావేశంలో తీవ్ర రాద్దాంతం జరిగింది. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు అభివృద్ధి పనులకు ఇసుక అనుమతులు ఇవ్వని తహసీల్దారు వాష్ సంస్థకు ఏ విధంగా అనుమతులు ఇచ్చారని గట్టిగా నిలదీయడంతో తహసీల్దారు సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో మండలంలో అధికారికంగా ఇసుక ర్యాంపు ఏర్పాటు చేసి అభివృద్ధి పనులకు సహకరించాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

ఎడ్లబండ్లతో తోలుకుంటున్న వైనం

మండలంలో అధికారుల నుంచి అనుమతులు లభించకపోవడంతో సామాన్యులు ఇంటి నిర్మాణాల కోసం ఎడ్లబండ్లను ఉపయోగించి ఇసుక తోలుకుంటున్నారు. ఇసుక అనుమతులు లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇసుక సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

ఇసుక అనుమతులపై తహసీల్దారు సానుకూలంగా స్పందించకపోతే గురువారం ప్రజాప్రతినిధులు తహసీల్దారు కార్యాలయాన్ని ముట్టడించనున్నట్టు సమాచారం. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్ణయించినట్టు సమాచారం.

రెవెన్యూ సిబ్బందిపై దాడికి యత్నం

చర్ల: చర్ల మండల పరిధిలోని బెస్తకొత్తూరు కేంద్రంగా సాగుతున్న ఇసుక అక్రమ వ్యాపారాన్ని అడ్డుకునేందు కు వెళ్లిన రెవెన్యూ సిబ్బందిపై ఇసుక మా ఫియా దాడికి యత్నించారు. దీంతో రెవెన్యూ సిబ్బంది బుధవారం చర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు బెస్తకొత్తూరు తాలిపేరు వాగు నుంచి మంగళవారం రాత్రి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న సమాచారం రావడంతో.. వీఆర్వో, వీఆర్ఏలు అక్కడికి వెళ్లారు. ముగ్గురు డ్రైవర్లు ట్రాక్టర్లలోని ఇసుకను పారబోసి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ట్రాక్టర్‌లను తహసీల్దార్ కార్యాలయానికి తీసుకు వచ్చే ప్రయత్నం చేయగా అంజనాపురం గ్రామం వద్ద కొంతమంది అడ్డుకుని బెదిరించారని వారు ఫిర్యాదు చేశారు.

ఆర్టీసీ గేటు వద్ద కార్మికుల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని ఆర్టీసీ గేటు వద్ద టీఎస్ ఎంప్లాయిస్ యూనియన్(ఎఐటీయుసీ) ఆధ్వర్యంలో బుధవారం గేటు ధర్నా నిర్వహించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ యూనియన్ డిపో కార్యదర్శి ఎం.సుందరం మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ నుంచి వేతన సవరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు టిమ్ మిషన్లు కొత్తవి చెప్పించాలని అన్ని ఖాళీలు పూర్తి చేయాలని అన్నారు. సిక్ చేసిన కార్మికులకు చార్జి షీట్లు ఇవ్వడం శోచనీయమన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లపై పని భారం పెంచుతున్నారని, దానిని తగ్గించాలని కోరారు. డిపోల్లో హైర్ బస్సుల పెంపుదల ఆలోచన విరమించుకోవాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం భద్రాద్రి డిపో అధ్యక్షుడు ఆర్ఎం కుమార్, కార్యదర్శి జి.సత్యనారాయణ, డిపో కోశాధికారి జీవీఆర్ ప్రసాద్, నాయకులు రాయప్ప, అనీల్‌కుమార్, రాజా, భగవాన్, ఈఎస్‌రావు, పీపీరావు, తిరుమలయ్య పాల్గొన్నారు.

'నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి'



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

దుమ్ముగూడెం: మండల ప్రభుత్వజూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం జా తీయసేవాపథంలో భాగంగా సమాజసేవపట్ల అవగాహనా కల్పించారు. క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ప్రోగ్రాం అధికారి ఆర్.వెంకటేశ్వరావు ఉద్భోధించారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు మల్లిఖార్జునరావు, శ్రీనివాసరావు, రామకృష్ణ, వినయ్, శోభన్, నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండళ్లు అనుమతి తీసుకోవాలి: ఆర్డీవో



మాట్లాడుతున్న ఆర్డీవో

భద్రాచలం: భద్రాచలం డివిజన్‌లోని వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహాక మండళ్లు రెవిన్యూ పోలీసు, పంచాయతీ అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని భద్రాచలం ఆర్డీవో శివనారాయణరెడ్డి అన్నారు. బుధవారం భద్రాచలం సబ్‌కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వినాయక చవితి ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి నిమజ్జన సమయంలో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, భద్రాచలంలో ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా ఒక ప్రణాళిక ప్రకారం వాహనాల పార్కింగ్ చేసి భక్తులు, పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో రమాదేవి, ఇరిగేషన్ డీఈ రాములు, టెంపుల్ డీఈ రవీందర్, ఎక్సైజు సీఐ జయశ్రీ పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

భద్రాచలంటౌన్: ప్రభుత్వ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం గ్రామ సర్పంచ్ భూక్యశ్వేత అన్నారు. బుధవారం పట్టణంలోని జలగం కాలనీలో లబ్దిదారులకు చెక్కులను సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ వెంకటలక్ష్మి, వార్డు సభ్యులు మిడియం లక్ష్మి, జేఈ వెంకటేశ్వరరావు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టపగలే.. కొట్టిచంపారు

ఎన్డీ చంద్రన్న వర్గం చేతిలో టీడీపీ కార్యకర్త భాస్కర్ హత్య


నర్సంపేటలో పోలీసు బలగాలు(ఇన్‌సెట్) రాయలభాస్కర్ (ఫైల్)

పాల్వంచ రూరల్: అడవి పక్కనే నర్సంపేట గ్రామం. ఉదయాన్నే గ్రామస్థులంతా వ్యవసాయ పనుల కోసం సిద్ధమౌతున్నారు. అంతలో చేతిలో తుపాకులు, కర్రలతో 20 మంది రాయల భాస్కర్ ఇంటికి వెళ్లింది. దళాన్ని చూసిన భాస్కర్ సమీప జామాయిల్ తోటలో పరుగులు తీశాడు. అక్కడ నుంచి జామాయిల్ తోటలో దళం తుపాకులు, కర్రలతో చితక బాదారు. ఆతర్వాత గ్రామ బొడ్రాయి వద్దకు తీసుకువచ్చి అందరు చూస్తుండగానే చితకబాదారు. ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం నర్సంపేటలో మంగళవారం ఉదయం జరిగింది.

ఇదీ జరిగింది

పాల్వంచ మండలంలోని పాండురంగాపురం గ్రామపంచాయతీ నర్సంపేట గ్రామానికి చెందిన రాయలభాస్కర్ (55) తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తున్నాడు. వ్యవసాయం చేసుకుంటూ ట్రాక్టర్‌తో వ్యవసాయ కిరాయిలకు పంపిస్తూ జీవనం సాగిస్తున్నాడు. సీపీఐ ఎంఎల్ ఎన్డీ చంద్రన్న వర్గానికి సానుభూతిపరుడిగా ఉంటున్నాడని సమాచారం. ఈనేపథ్యంలో నాలుగు నెలల క్రితం రాయలవర్గం దళాలతో సంబంధాలు పెట్టుకున్నట్లు తెలిసింది. ఈక్రమంలో పోడు భూములు, ట్రాక్టర్ కిరాయిల విషయంలో సమీపంలో ఉన్న రాజీవ్ నగర్ కాలనీ గొత్తి కోయలతో రాయల భాస్కర్‌కు వివాదాలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో ఎంఎల్ ఎన్డీ చంద్రన్న వర్గానికి చెందిన దళ కమాండర్ రవి పలుమార్లు హెచ్చరించినట్లు తెలిసింది. దీంతో రాయల భాస్కర్ ఎన్డీ రాయల వర్గానికి చెందిన దళాలకు చెప్పినట్లు సమాచారం.

చంద్రన్నవర్గం పనే

రాయల వర్గానికి దగ్గరగా గొత్తి కోయలను బెదిరిస్తున్నారని నెపంతో చంద్రన్న వర్గానికి చెందిన మోరె రవి దళం ఉదయం నర్సంపేట భాస్కర్ ఇంటికి వెళ్లారు. మొత్తం 10మంది దళ సభ్యులతో పాటు మరో 10మంది గొత్తికోయలతో కలిసి వెళ్లగా అప్పటికే గమనించిన భాస్కర్ ఇంటిపక్క నుంచి సమీపంలోని జామాయిల్ తోటకు పరుగులు తీశారు. దళం సభ్యులు వెంటాడి జామాయిల్ తోటలో పట్టుకొని తుపాకి మడమలతో, కర్రలతో తీవ్రంగా కొట్టారు. కాళ్లు చాతిపై తగిలిన దెబ్బలకు అక్కడే కుప్పకూలిపోయాడు. కొన ప్రాణంతో ఉన్న భాస్కర్ తిరిగి గ్రామంలోకి తీసుకువచ్చి ప్రజలు చూస్తుండగానే మళ్లీ కొట్టారు. భాస్కర్ భార్య నాగమణి, కొడుకు సందీప్ ప్రాధేయపడ్డా విడిచిపెట్టలేదు. గ్రామానికి చెందిన శ్రీను, వెంకన్న వదిలి పెట్టమని కోరగా.. దళకమాండర్ రవి అడ్డువచ్చిన శ్రీనును కూడా తుపాకీతో కొట్టాడు. దీంతో అక్కడ నుంచి శ్రీను, వెంకన్న వెళ్లిపోయారు. తీవ్రగాయాలతో రోడ్డుపై పడి పోయిన భాస్కర్‌కు మంచినీళ్లు కూడా ఎవరూ పోయవద్దని హెచ్చరించారు. గిరిజనులపై పెత్తనం చెలాయిస్తే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని హెచ్చరికలు చేశారు. దళం సభ్యులు అక్కడ నుంచి వెళ్లిపోయిన తర్వాత గ్రామస్థులు ఆసుపత్రికి తీసుకువెళ్దామని ప్రయత్నించగా అప్పటికే మృతిచెందాడు.

పోలీసులు రంగ ప్రవేశం

దళం చేతిలో హత్యకు గురైన రాయల భాస్కర్ మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ఎస్‌పి అంబర్‌కిషోర్‌ఝా మంగళవారం సందర్శించారు. భాస్కర్‌కు తగిలిన గాయాలను పరిశీలించారు. స్థానిక పోలీసులతో మాట్లాడారు. నర్సంపేట గ్రామంలో దళం చేతిలో రాయల భాస్కర్ హత్య విషయం తెలుసుకొని పోలీసులు అక్కడకు చేరుకున్నారు. గ్రామస్థులతో మాట్లాడారు. జరిగిన సంఘటన పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పెషల్ పార్టీ పోలీసులు రంగ ప్రవేశం చేశారు. రాజీవ్‌నగర్ కాలనీ వైపు ప్రత్యేక బలగాలు కాలి నడకన వెళ్లి గాలింపు చర్యలు చేపటాయి. పాండురంగాపురం, నర్సంపేట, ప్రభాతనగర్ గ్రామాల్లో బలగాలు మోహరించాయి.

నాడు ప్రభాత్‌నగర్... నేడు నర్సంపేట

పాల్వంచ రూరల్: నాడు ప్రభాతనగర్‌లో...నేడు నర్సంపేటలో హత్యలతో ప్రజలు వణికి పోతున్నారు. అప్పడు మావోయిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి భద్రు దళంతో క్రియాశీలకంగా ఉన్న మోరె రవి ప్రభాతనగర్‌లో సామా వెంకటరెడ్డిని కాల్చి చంపారు. ఇప్పుడు ఎన్డీ దళ కమాండర్‌గా మోరె రవి నర్సంపేటలో రాయల భాస్కర్‌ను హత్య చేశాడు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన మోరె రవి పాల్వంచలో నివాసం ఏర్పర్చుకున్నారు. తొలుత సీపీఐ ఎంఎల్ ఎన్డీలో పనిచేశాడు. ఈ క్రమంలో ప్రభాతనగర్ ఏరియాలో పోడు భూముల సమస్యలపై పనిచేస్తూ కొంత మంది చేతిలో ఉన్న వందల ఎకరాల భూములపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలో ప్రభాతనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సామ వెంకటరెడ్డికి, రవికి తీవ్ర విభేదాలు చోటుచేసుకున్నాయి. చివరకు రవి, భద్రు దళంలో పనిచేస్తూ వెంకటరెడ్డిని కాల్చి చంపారు. ఆతర్వాత పోలీసులకు లొంగిపోయి కొంతకాలం బయటకు వచ్చి పలు పార్టీల్లో పనిచేశాడు. ఇప్పుడు సీపీఐ ఎంఎల్ ఎన్డీ చంద్రన్న వర్గంలో పనిచేస్తూ ఇటీవలే దళ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఉల్వనూరు అటవీ ప్రాంతం దళకమాండర్‌గా పనిచేస్తున్నాడు. నర్సంపేటకు చెందిన భాస్కర్‌ను హత్య చేయడంతో ఈప్రాంతం లో మోరె రవి మరోసారి సంచలనం రేపాడు. పట్టపగలు దళంతో వచ్చి హత్య చేయడంతో ప్రజలు వణికి పోతున్నాడు.

ఆగస్టు 14 నుంచి రగిలింది

హత్యకు గురైన రాయలభాస్కర్ మొదట ఎన్డీ చంద్రన్న వర్గానికి సానుభూతి పరుడుగు ఉండేవాడు. ఆతర్వాత రాయల వర్గానికి దగ్గరయ్యాడు. రాజీవ్‌నగర్ కాలనీలోని చంద్రన్న వర్గానికి చెందిన భుద్ర, శ్రీను, మరో ఇరువురితో రాయల భాస్కర్‌కు గొడవలు జరుగుతున్నాయి. ఈవిషయంపై దళ కమాండర్ మోరె రవి పలుమార్లు భాస్కర్‌ను హెచ్చరించాడు. దీంతో భాస్కర్ ఎన్డీ రాయల వర్గానికి చెందిన బట్టు ప్రసాద్, ఆజాద్ దళాల వద్దకు వెళ్లి మోరె రవి హెచ్చరిస్తున్నట్లు వివరించాడు. వీరు 14వ తేదీ రాత్రి చంద్రన్న వర్గానికి చెందిన భుద్ర, శ్రీనును కొట్టి వెళ్లినట్లు తెలిసింది. ఆతర్వాత ఈ హత్య జరిగింది. చంద్రన్న, రాయల వర్గాల ఆదిపత్య పోరు హత్యల వరకు దారితీసింది.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

ఇల్లెందురూరల్: ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓవ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం జాల్లా ఇల్లెందు మండల పరిధిలోని భద్రుతండా గ్రామంలో బుధవారం జరిగింది. పోలారం పంచాయతీ భద్రుతండాకు చెందిన ఇస్లావత్ రాంజి(42) ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న రాంజీ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. కొమరారం పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా రాంజి దహన సంస్కారాలకు డబ్బులు సైతం లేకపోవడంతో కొమరారం ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ రూ.నాలుగువేలు ఆందించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి


శ్రీనివాసరావు (ఫైల్)

కల్లూరు: ఖమ్మం జిల్లా కల్లూరు మండలం యజ్ఞనారాయణపురంలో బుధవారం విద్యుదా ఘాతంతో రైతు మృతిచెందాడు. సంఘటనకు సంబంధించి గ్రామస్థులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన కట్టా శ్రీనివాసరావు(36) బుధవారం సాయంత్రం వరిపొలానికి నీరు పెట్టేందుకు వ్యవసాయ మోటార్ స్విచ్ ఆన్‌చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. కుటుంబసభ్యులు కల్లూరులో ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమించి మృతిచెందాడు. శ్రీనివాసరావుకు భార్య అరుణ, కుమారుడు ఉన్నారు.

రేంజర్ సదానందాచారి సస్పెన్షన్

అశ్వారావుపేట: స్వాతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండాను ఆవిష్కరించకుండా మద్యం మత్తులో మునిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అచుతాపురం అటవీపరిశోధన కేంద్రం అధికారి సదానందాచారిపై సస్పెన్షన్ వేటు పడింది. మంగళవారం తన కార్యాలయంలో జెండా ఎగరేయలేదు. పైగా బెల్ట్‌షాపులో మద్యం తాగుతూ జెండాను ఎగురవేయక పోవడం పెద్దనేరం కాదని వ్యాఖ్యానించారు.. దీనిపై ఆంధ్ర జ్యోతిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన వరంగల్ డీఎఫ్ఓ పురుషోత్తం సదానందచారి సస్పెన్షన్‌కు ఉన్నతాధికారులకు లేఖ రాశారు. దీని ఆధారంగా సస్పెన్షన్ చేశారు. ఆయన స్థానంలో వరంగల్‌లో రేంజర్‌గా పని చేస్తున్న నాగిని భానుకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. సదానందచారి గతంలో కరీంనగర్ జిల్లా కాటారంలో పనిచేసి, సస్పెండయ్యారు.

అంతర్ జిల్లాల దొంగల అరెస్టు

- ఆరుక్వింటాళ్ల కాపర్ వైరు స్వాధీనం
- రికవరీ సొత్తు విలువ సుమారు రూ. ఎనిమిది లక్షలు
- ఇద్దరు నిందితుల అరెస్టు.. పరారీలో ఒకరు..
- వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ ఎస్పీ కోటిరెడ్డి


నిందితులను చూపుతున్నఎస్పీ

బయ్యారం: జల్సాలు, చెడువ్యసనాలకు అలవాటుపడి నాలుగు జిల్లాల పరిధిలో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరిని బుధవారం మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో అరెస్టు చేశారు. వీరిని కోర్టులో హాజరు పరిచినట్లు ఆ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం సుదిమళ్లకు చెందిన కుందూరి అనిల్‌రెడ్డి, మర్రిగూడెం గ్రామానికి చెందిన కుంజ శేఖర్ మంచి స్నేహితులు. సుదిమళ్లకు చెందిన అనిల్‌రెడ్డి ఎలక్ట్రికల్ విభాగంలో డిప్లమా చేసిన అనంతరం ఇల్లందులోని ఓ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ షాపులో పనిచేసేవాడు. ఈక్రమంలోనే అక్కడికి తరుచూ వస్తున్న మర్రిగూడేనికి చెందిన కుంజ శేఖర్‌తో పరిచయం ఏర్పడింది.దొంగతనాలకు పన్నాగం పన్నారు. అనుకున్నదే తడువుగా తనకున్న పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సుమారు ఆరునెలల వ్యవధిలో మహబూబాబాద్, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలో 59 ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్‌వైరును అపహరించారు. దీన్ని సులువుగా విక్రయించేందుకు ఎవరికీ అనుమానం రాకుండా ఇంటి వద్దనే కరిగించి, బిళ్లలుగా మార్చేవారు. దాదాపు ఆరు క్వింటాళ్ల బిళ్లలను సొంత ఆటోలో ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా.. గార్ల ఎస్‌ఐ వంశీధర్ నేతృత్వంలో వాహన తనిఖీల్లో దిరికారు. కాపర్‌వైరు విలువ సుమారు రూ.5లక్షల వరకు ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. జిల్లాల వారిగా నిందితులు మహబూబాబాద్ జిల్లా పరిధిలో 22, ఖమ్మంలో 06, భద్రాద్రి కొత్తగూడెంలో 30, వరంగల్ పరిధిలో ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలలో కాపర్‌వైరు అపహరించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. అనిల్‌రెడ్డి, శేఖర్‌పై అవసరమైతే పీడీ యాక్టు కింద కూడా కేసు నమోదు చేయనున్నట్లు ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి పేర్కొన్నారు.

నా భార్యపై చర్య తీసుకోండి

ఇల్లెందు ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట భర్త బైఠాయింపు


ఐసీడీఎస్ కార్యాలయం వద్ద పిల్లలతో బైఠాయించిన శ్రీనివాస్

ఇల్లెందురూరల్: భర్తల వేధింపులు తాళలేక తమకు రక్షణ కల్పించమంటూ... జీవనభృతి ఇవ్వాలంటూ ఆందోళనలు... న్యాయవివాదాలకు దిగుతున్న భార్యలను అనేక మందిని చూశాం. కానీ తన భార్య అన్యాయం చేసిందంటూ ఆమెపై చర్యలు తీసుకోవాలంటూ ఏకంగా భర్త ఆందోళనకు దిగాడు. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో బుధవారం జరిగింది. బాధితుడి కథనం ప్రకారం సుదిమళ్ల పంచాయతీలోని సుభాశ్‌నగర్‌లో నివసిస్తున్న కుంజ శ్రీనివాస్ అంగన్‌వాడీ కేంద్రంలో వర్కర్‌గా పనిచేస్తున్న తన భార్య తమకు అన్యాయం చేసిందంటూ ఇరువురు పిల్లలతో ఐసీడీఎస్ ఇల్లెందు ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద బైఠాయించాడు. తాను ఫిర్యాదు చేసినప్పటికీ విచారణ పేరుతో జాప్యం చేస్తూ ఆమెపై చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించాడు. అందువల్లనే ఐసీడీఎస్ ఆఫీస్ ఎదుట బైఠాయించానని తెలిపాడు. కాగా ఐసీడీఎస్ ఇల్లెందు ప్రాజెక్ట్ సీడీపీవో దయామణి మాట్లాడుతూ ఈ వివాదం కుటుంబానికి సంబంధించిందని, శాఖాపరంగా తాము ఎలా చర్యలు తీసుకోలేమని పేర్కొన్నారు. అంతేగాక శ్రీనివాస్ వేధిస్తున్నాడంటూ ఆయన భార్య జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారని ఈమేరకు విచారణ జరపాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశించారని సీడీపీవో తెలిపారు.. కాగా శ్రీనివాస్ భార్య ఫోన్‌లో మాట్లాడుతూ తనను అనేక విధాలుగా హింసిస్తూ వేధింపులకు గురిచేశాడని ఆవేదన వ్యక్తం చేసింది. తనపై తప్పుడు ఫిర్యాదులు, అసత్య ప్రచారాలు చేస్తున్నాడని వాపోయింది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.

మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	03

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855

ఈవో రమణమూర్తి: 94910 00705

ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300


- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	19
వందగదుల సదనం	62	23
శ్రీరామ సదనం	18	11
టీటీడీ సదనం	26	05
సౌమిత్రి సదనం	30	09

సంప్రదించండి..

దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

● భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో ధరలు (క్వింటాలుకు)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	3,000	4,625	5,000
మిర్చి	2,000	3,800	5,000
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	4,200	4,300	4,411
పెసలు	3,300	3,900	4,711
మొక్కజొన్న	1,000	1,000	1.306
బొబ్బర్లు	5,100	5,100	5,100

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	29	26
కొత్తగూడెం	32	26

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలంటౌన్: జిల్లాలోని నాలుగు గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాలల్లోని వివిధ ఖాళీపోస్టులను అవుట్ సోర్సింగ్ ద్వారా నిరుద్యోగ యువతతో భర్తీచేస్తామని జిల్లా కలెక్టర్, ఇన్‌చార్జి ఐటీడీఏ పీవో రాజీవ్‌గాంధీ హనుమంతు ఒకప్రకటనలో తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాల్లో డిగ్రీ కళాశాలలు బాలురు ఒకటి, మూడు బాలికలకు ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తామన్నారు.

కళాశాల్లో పనిచేసేందుకు బోధనేతర సిబ్బంది దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థనను అవుట్‌సోర్సింగ్ పద్ధతిన నియమిస్తామని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను ఈనెల26వ తేదీలోగా ప్రాంతీయ సమన్వయ అధికారికి సమర్పించాలని వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఇలా ఎన్నిసార్లు..?

- కడుతున్నారు.. కూల్చుతున్నారు..
- భద్రాద్రి వంతెన ఫిల్లర్ల నిర్మాణంలో నత్తనడక
- పనుల నిర్మాణ తీరుపై ఎన్‌హెచ్ ఉన్నతాధికారుల అసంతృప్తి

భద్రాచలం: భద్రాచలంలో రెండో వారధి నిర్మాణంలో లోపాలు తలెత్తుతున్నాయి. అసలే అంతంత మాత్రంగా సాగుతున్న పనుల పురోగతికి విఘాతం కలుగుతోంది. రెండో వారధి నిర్మాణానికి అవసరమైన ఫిల్లర్ల నిర్మాణంలో తరచూ సాంకేతికపరమైన లోపాలు తలెత్తుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు పేర్కొంటున్నారు. తాజాగా సారపాక వైపు నుంచి భద్రాచలం వైపు వస్తుండగా నిర్మిస్తున్న ఫిల్లర్ వంకరగా రావడంతో ఆ భాగాన్ని బుధవారం ఇంజనీరింగు అధికారుల సూచన మేరకు నిర్మాణ సంస్థ సిబ్బంది కూల్చివేశారు. ఇటీవల పలుమార్లు ఇలా ఫిల్లర్లు వంకరగా రావడంతో కూల్చివేసినట్లు ప్రచారం సాగుతోంది. సుమారు మూడు నెలల క్రితం నేషనల్ హైవే సీఈ ఢిల్లీ నుంచి వచ్చి వారధి నిర్మాణ పనులను పరిశీలించి అసంతృప్తిని వ్యక్తంచేసినట్లు విశ్వసనీయ సమాచారం. అంతే కాదు ఇదే రీతిలో పనులు కొనసాగితే కాంట్రాక్టు రద్దుచేస్తామని హెచ్చరించినట్లు వినికిడి.

2015 ఏప్రిల్ ఒకటిన పనులు ప్రారంభం

భద్రాచలం వద్ద గోదావరిపై రెండో వారధి పనులు వాస్తవానికి జూలై 2014లో ప్రారంభం కావాల్సి ఉంది. సాంకేతికపరమైన అనుమతుల జాప్యంతో ఈ పనులు ప్రారంభంలో ఆలస్యం ఏర్పడింది. కాగా 2015 ఏప్రిల్ ఒకటిన రూ.65 కోట్లతో చేపట్టిన పనులకు కేంద్ర మంత్రులు నితన్‌గడ్కరీ, బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు శంకుస్థాపన చేశారు. ముంబైకి చెందిన కనస్ట్రక్షన్ ఈ టెండర్ దక్కించుకుంది. వారధికి 37పిల్లర్లతో రెండేళ్లలో నిర్మాణం పూర్తిచేయాల్సి ఉంది.

తొలి నుంచి నత్తనడకే..

తొలి నుంచి రెండో వారధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ క్రమంలో జాతీయ రహదారుల శాఖ అధికారులు పలుమార్లు సంబంధిత సంస్థకు నోటీసులు జారీచేసినా ఎటువంటి పురోగతి లేదు. 2016 జూలైనాటికి ఈ పనులు పూర్తిచేయాల్సి ఉంది. నిర్దేశించిన సమయానికి పనులు పూర్తికాకపోవడంతో సంబంధిత సంస్థ వినతి మేరకు నేషనల్ హైవే ఉన్నతాధికారులు 2017 సెప్టెంబరు 30 వరకు రెండో వారధి నిర్మించేందుకు గడువు పొడిగించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం 2018 జూలై నాటికైనా పనులు పూర్తవుతాయా అనేది ప్రశ్న.

ఫిల్లర్లు పగలకొట్టడానికి కారణం ఇదే..

భద్రాద్రిలో రెండో వారధికి సంబంధించిన ఫిల్లర్ల లెవల్‌లో తేడా రావడంతో పరిశీలించిన అధికారులు ఆ భాగాన్ని తొలగించాలని ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఇటీవల పలు ఫిల్లర్లపై భాగాన్ని పగలకొడుతున్నారు. సెంట్రింగ్‌లో నూతన విధానం ద్వారా వీటిని నిర్మించగా ఈ సమస్య రావడంతో తిరిగి సాధారణ పద్ధతిలోనే ఫిల్లర్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలుస్తోంది.



ఫిల్లర్‌ను పగులగొడుతున్న దృశ్యం

ఫిల్లరు కూలిపోయినట్లు పుకార్లు

భద్రాద్రి రెండో వారధి నిర్మాణంలో ఫిల్లరు కూలిపోయిందంటూ బుధవారం సాయంత్రం జోరుగా పుకార్లు షికార్లు చేశాయి. దీంతో మొదటి వారధిపై నుంచి దానిని చూసేందుకు పలువురు అక్కడికి చేరుకున్నారు. సోషల్ మీడియాలో సైతం దీనిపై ప్రచారం జరగడంతో అంతా ఆందోళన చెందారు.

మేమే సూచించాం: నేషనల్ హైవే డీఈ

ఫిల్లర్ నిర్మాణంలో మేమే సుమారు పది సెంమీ. భాగం ఫ్లమ్ తేడారావడంతో (వంకర) కూల్చివేయాలని సంబంధిత నిర్మాణ సంస్థ సిబ్బందికి సూచించామని నేషనల్ హైవే డీఈ విద్యాసాగర్ తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'తో ఆయన మాట్లాడుతూ ఫిల్లరు కూలిపోయిన మాట వాస్తవం కాదు, సాంకేతికపరమైన లోపం రావడంతో కూల్చేవేశామన్నారు.

అపరాల మార్కెట్ ప్రారంభం

ఖమ్మం స్పోర్ట్స్: వ్యవసాయ మార్కెట్ యార్డులో అపరాల మార్కెట్‌ను బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా అపరాలు మార్కెట్‌కు రాకపోవడంతో వ్యాపార లావాదేవీలు నెమ్మదించగా ప్రస్తుతం కొత్త సీజన్‌లో అమ్మకానికి పెసలు, కందులు వస్తుండటంతో అపరాల యార్డును ఆయన ప్రారంభించి ఈనామ్ పద్ధతిలో జరిగిన కొను గోళ్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ ఆర్. సంతోష్‌కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ నర్సింహారావు, సూపర్‌వైజర్లు ఆంజనేయులు, రాజా పాల్గొన్నారు.

రెండురోజుల టోకెన్ సమ్మెకు కార్మికులు సిద్ధం

ఉమ్మడి జిల్లా సదస్సులోవక్తలు

ఖమ్మంకార్పొరేషన్: మునిసిపల్ కార్మికుల వేతనాలు పెంపు కోసం ఈనెల 29, 30తేదీల్లో రెండురోజులటోకెన్ సమ్మెకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ కార్మిక సంఘాల జేఏసీ నేతలు తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే నిరవధిక సమ్మెచేస్తామని హెచ్చరించారు. బుధవారం ఖమ్మంలోని షాదీఖానాలో ఉమ్మడి ఖమ్మంజిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ , ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి కె.సూర్యం, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఏసురత్నం, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు ఎస్ఏ జలీల్ మాట్లాడారు. జీహెచ్ఎంసీతో సహా రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నా కేవలం జీహెచ్ఎంసీ కార్మికులకు మాత్రమే వేతనాలు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు ఆదేశించినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు.



సదస్సులో జేఏసీ నాయకులు అభివాదం

బంగారు భవిత!

ఉన్నతమైన చదువులు చదివినా ఉద్యోగం రాక.. ఉపాధి అవకాశాలు ఉన్నా సద్వినియోగం చేసుకోలేని గిరిజన యువత జీవితాల్లో వెలుగులు నింపుతోంది భవిత కార్యక్రమం.. ఏటా ఎందరికో శిక్షణను ఇచ్చి స్వయం ఉపాధిని పొందేలా చేస్తోంది. వారి భవిష్యత్తుకు రాచబాట వేస్తోంది. రెండు రోజుల పాటు అవగాహన కల్పించి.. మూడు నెలల పాటు కోరుకున్న అంశంలో శిక్షణ ఇచ్చి నేరుగా ఉద్యోగా అవకాశాలను కల్పిస్తూ గిరిజన యువతీ యువతకు బాసటగా నిలుస్తోంది. గిరిజన నిరుద్యోగ యువతకు వరంగా మారిన "భవిత"పై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

\- అశ్వారావుపేట రూరల్



ఉద్యోగాల ఎంపికకు జాబ్‌మేళా నిర్వహిస్తున్న అధికారులు



ఉపాధి అవకాశాలను చూసుకుంటున్న గిరిజన యువత



సదస్సులతో అవగాహన పెంచుకుంటున్న యువత



కుట్టు శిక్షణ పొందుతున్న యువతులు

- ఐటీడీఏ ద్వారా మూడు నెలల ఉచిత శిక్షణ
- 100 అంశాల్లో ఉపాధి అవకాశాలు
- నాలుగేళ్లలో 1,200 మందికి ఉద్యోగాలు
- ఆదివాసీలకు అండగా నిలుస్తున్న గిరిజన సంక్షేమ శాఖ

గిరిజన సంక్షేమానికి ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఏటా రూ.వేల కోట్లు ఖర్చు చేస్తుంది. రకరకాల పథకాలు ఉన్నా యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పన అంతంత మాత్రంగానే ఉంటోంది. నిత్యం ఐటీడీఏ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కనీసం ప్రైవేటు రంగంలోనైనా ఉపాధి కల్పించండంటూ వేడుకునే యువత వేలల్లోనే ఉన్నారు. అధికారులు తగిన ఉద్యోగాలు కల్పించకలేకపోవటంతో నిరుద్యోగ యువత పెడదారి పట్టిన ఘటనలు లేకపోలేదు.

నాలుగేళ్లలో 1 20మందికి ఉద్యోగ, ఉపాధి..

2013లో ప్రారంభమైన ఈకార్యక్రమం ద్వారా ఏటా వేలాది మంది నిరుద్యోగులు శిక్షణలు పొందుతూ వంద లసంఖ్యలో ఉద్యోగాలు పొందారు అవగాహన సదస్సులు, శిక్షణ అనంతరం వివిధ కంపెనీల సహకారంతో మండల, నియోజకవర్గస్థాయిలో జాబ్ మేళాలను నిర్వహిస్తూ ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలను కల్పిస్తారు. ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్, హైదరాబాదు, భద్రాచలం, సూర్యాపేట ఇలా పలు ప్రాంతాల్లో ఉగ్యోగ అవకాశాలను కల్పించారు. రెండు రోజుల పాటు శిక్షణను ఇచ్చారు. ఏడాదిలో దాదాపు 2500మంది అవగాహన కార్యక్రమాలకు హాజరయ్యారు. వీరిలో 700మంది వివిధ అంశాల్లో శిక్షణ పొందగా 500 మంది వరకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలను పొందారు. మరికొందరు ఐటీడీఏ ద్వా రా స్వయం ఉపాధిని పొందారు. 2015లో 10 మండలాల్లో రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించగా 1,115 మంది శిక్షణ పొందారు. వీరిలో దాదాపు 200మంది కి రక్ష సెక్యూరిటీ ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించారు. 2016లో దాదాపు 1,050 మందికి వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. దాదాపు 300మందికి ఉద్యోగాలు కల్పించారు. 2017-18కి సంబంధించి అశ్వారావుపేటలో రెండు రోజుల పాటు అవగాహన సదస్సును నిర్వహించారు. 90 మందిని శిక్షణకు ఎంపిక చేశారు. 26మందికి నేరుగా ఉ ద్యోగ అవకాశాలను కల్పించారు. ఈఏడాది మరో 15 చోట్ల కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు తయారుచేస్తున్నారు.

గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ ఆలోచనతోనే...

2013లో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కమిషనర్‌గా పనిచేశారు. ప్రతి సోమవారం ఐటీడీఏల్లో జరిగే ప్రజాదర్బారుకు గిరిజన యువతీ యువకులు వందలాదిగా వచ్చి ఉపాధి చూపమని దరఖాస్తులు చేసేవారు. సుదూర ప్రాంతాల నుంచి యువత స్వయం ఉపాధిని కల్పించాలంటూ రూ.వందలు ఖర్చుచేసి కార్యాలయానికి వస్తున్నారు. ఈనేపథ్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి జాబ్‌మేళాను నిర్వహిస్తే యువతకు దారి చూపవచ్చనే ఆలోచన చేశారు. కమిషనర్ ఆలోచన ప్రకారం భవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నిరంతరం నిరుద్యోగ యువతకు బాసటగా నిలుస్తూ వస్తోంది భవిత.

దాదాపు 100 అంశాల్లో శిక్షణ..

భవిత కార్యక్రమం ద్వారా దాదాపు వందఅంశాల్లో నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు శిక్షణ ఇస్తున్నారు. విద్యార్హతల ఆధారంగా శిక్షణకు ఎంపిక చేస్తారు. ఐదో తరగతి నుంచి ఎంఎస్సీ, బీటెక్ ఇలా వరకు విద్యాభ్యాసం చేసిన వారు శిక్షణ పొందటానికి అర్హులే. జిల్లా కేంద్రాలతో పాటు రాష్ట్ర రాజదానిలోనూ దాదాపు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ, వసతిని కల్పిస్తున్నారు. సెక్యూరిటి. డాటా ఎంట్రీ, టాలీ అకౌంటెంట్, హోటల్ క్యాషియర్, మేనేజ్‌మెంట్, వైద్యరంగంలో ఏఎన్ఎం, జీఎన్ఎం, భవన నిర్మాణ రంగంలో ఎలక్ట్రిషియన్, వెల్డర్, రాడ్ వెండింగ్, ప్లంబర్, పెయింటింగ్, డెకరేషన్, జనరల్ వర్క్స్, మల్టీమీడియాలో వెబ్ డిజైనర్, మల్టీ మొబైల్ సర్వీస్, మహిళలకు బ్యూటిషియన్, కుట్లు అల్లికలు, కంప్యూటర్ ట్రైనింగ్, ఆటో క్యాడ్ ఇలా దాదాపు వంద అంశాల్లో వీరికి శిక్షణను ఇస్తారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న దీన్‌దయాల్ ఉపాధ్యాయ కౌసల్య యోజన(డీడీజీకేవై), ప్రధానమంత్రి కౌసల్య కిసాన్ యోజన(పీఎంకేవీవై)ద్వారా గిరిజన యువతకే కాకుండా ఇతర వర్గాల వారికి శిక్షణ ఇస్తున్నారు.

రూ.8వేల నుంచి రూ.25వేల వరకు..

విద్యార్హత, తీసుకున్న శిక్షణ ఆధారంగా ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాల కల్పన జరుగుతుంది. వీరి వేతనం రూ.8వేల నుం చి రూ.25వేల మధ్యన ఉంటుంది. సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడిన వారే ఎక్కువగా ఉన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో పదుల సంఖ్యలోనే పనిచేస్తున్నారు. నర్సు శిక్షణ తీసుకున్న పలువురు నేడు వైద్యశాఖలో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్నారు. పలువురు కాంట్రాక్టు పద్ధతిలోనే పనిచేస్తున్నారు.



జాబ్‌మేళాలో పేర్లు నమోదు చేసుకుంటున్న యువతులు



భవిత ద్వారా ఉద్యోగాన్ని పొందాను..

జె.శివాజీ, బచ్చువారిగూడెం

భవిత ద్వారా హైదరాబాదులో 2016లో శిక్షణ పొందాను. వజీర్ స్కిల్స్ సెంటర్ ద్వారా మూడు నెలల పాటు శిక్షణ పొందాను. ప్రస్తుతం ఇక్కడే హెరిటేజ్ ఫుడ్ సూపర్ మార్కెట్‌లో ప్రైవేటుగా ఉద్యోగం చేస్తున్నాను. ఒకపుడు ఖాళీగా ఉండి భవిత ద్వారా ప్రస్తుతం ఉపాధిని పొంది నెలకు రూ.తొమ్మిది వేల వరకు వేతనాన్ని పొందుతున్నాను.



ఎందరికో ఉపాధి..

సీహెచ్..అంబిక.. వెంకటాపురం మండలం

మాది మారుమూల మర్లగూడెం గ్రామం. భవిత ద్వారా గతేడాది శిక్షణ పొంది ప్రస్తుతం హెరిటేజ్ ఫుడ్ సూపర్‌మార్కెట్‌లో కస్టమర్ సేల్స్ అసోసియేట్‌గా పనిచేస్తున్నా. భవిత ద్వారా ఎందరో ప్రైవేటు, ప్రభుత్వ రంగాల్లో ఉపాధిని పొందారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటే భవితకు ఢోకా ఉండదు.



వరంగల్‌లో ఉచితంగా శిక్షణ తీసుకున్నా..

పి.ముత్యాలరావు..ఆసుపాక..అశ్వారావుపేట మండలం

భవిత ద్వారా నిర్వహించిన అవగాహన సదస్సులకు హాజరై డ్రైవింగ్‌లో శిక్షణ పొందాను. గతేడాది మార్చి 9వ తేదీనుంచి దాదాపు 45రోజుల పాటు వాహనాలు నడపటంతో శిక్షణ పొందాను. శిక్షణ పొందినందుకు సర్టిఫికెట్ ఇచ్చారు.



స్వయం ఉపాధి కల్పనే ధ్యేయం..

వెంకయ్య, భవిత కోఆర్డీనేటర్

గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా భవితను ముందుకు తీసుకెళుతున్నాం. జిల్లా పాలనాధికారి, ఉన్నతాధికారుల సూచనల ప్రకారం కార్యక్రమ నిర్వహణ చేపడుతున్నాం. ఇతర వర్గాల వారికి ఉపాధి చూపేందుకు కృషిచేస్తున్నాం.



అనేక విషయాలను నేర్చుకున్నా..

జి.జ్యోతి, వినాయకపురం

రెండు రోజుల పాటు నిర్వహించిన అవగాహన సదస్సులకు హాజరయ్యాను. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగ, ఉపాధి లేక ఖాళీగా ఉంటున్నారు. శిక్షణా కార్యక్రమంలో అనేక అంశాలపై అవగాహన కల్పించారు.

---

eNAM Uttam Fasal Uttam Enaam

ఈ నామ్‌కేవాస్తే..!

- వ్యవసాయ మార్కెట్‌లో ఈ-మార్కెటింగ్ అమలు ఎప్పుడు? ● ఎప్పటికప్పుడు వాయిదాలతో సరి..
- దళారుల దందాకు అడ్డుకట్ట ఎన్నడు? ● త్వరలో ప్రారంభం కానున్న పత్తిసీజన్ ● ఆన్‌లైన్ కొనుగోళ్లకోసం రైతుల ఎదురుచూపు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం)

రైతుకు గిట్టుబాటు ధర... దళారీ వ్యవస్థ నిర్మూలన.. వ్యవసాయ మార్కెటింగ్‌కు ఆదాయం తదితర లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెటింగ్ ఈ-నామ్ వ్యవస్థ ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో ఇప్పట్లో అమలుకు నోచుకునే అవకాశం కనిపించడం లేదు. ప్రతీసారి ఏదో ఒక సాకుతో ఈ-నామ్ అమలు వాయిదా పడుతూనే ఉంది. దాంతో మార్కెట్‌లో దళారీ వ్యవస్థ నిర్మూలన జరగడంలేదు. వాస్తవానికి బుధవారం నుంచి ఖమ్మం మార్కెట్‌లో ఈ-నామ్ పద్ధతిలో మిర్చి, పత్తి కొనుగోళ్లు జరుగుతాయని మార్కెటింగ్ శాఖ పేర్కొన్నప్పటికీ మళ్లీ వాయిదా పడింది. ఈసారి కంప్యూటర్లు రాలేదని వర్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ-నామ్ కోసం రూ.30లక్షలతో మార్కెటింగ్ శాఖ కంప్యూటర్లను కొనుగోలు చేయాలనుకుంది. అయితే జీఎస్టీ రావడంతో కంప్యూటర్ల ధరల్లో వ్యత్యాసం వల్ల టెండర్లను రద్దు చేశామని, అందువల్లే కంప్యూటర్లు కొనుగోలు చేయలేదని చెబుతున్నారు. మరో నెల రోజుల్లో పత్తి సీజన్ కూడా ప్రారంభమవుతోంది. ఇప్పటి నుంచే ఈ-నామ్ కొనుగోళ్లు ప్రారంభిస్తేనే అప్పటి వరకు రైతులు, వ్యాపారులు నూతనవిధానానికి అలవాటు పడే అవకాశం ఉంటుంది. కానీ ఎప్పటికప్పుడు ఆలస్యమవుతుండడంతో రైతులు నిరాశ చెందుతున్నారు.

ఆదిలోనే హంసపాదు..

ఈ-నామ్ వ్యవస్థ ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో గత ఏడాది నుంచే అమలుకావాల్సి ఉంది. కానీ ఇంతవరకు పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. ఈ సీజన్‌లో అయినా ఈ-నామ్‌లో కొనుగోళ్లు ఉంటాయా అని రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటినుంచే కార్యచరణ జరపాల్సి ఉన్నప్పటికీ మళ్లీ అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. తెలంగాణలోనే ప్రముఖ వ్యవసాయ మార్కెట్‌లో ఒకటిగా ఉన్న ఖమ్మం మార్కెట్‌కు ఏటా రూ.15కోట్ల వరకు ఆదాయం లభిస్తోంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన పంట విలువలో వ్యాపారులు 1శాతం, మార్కెటింగ్ శాఖకు సెస్ చెల్లిస్తారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పత్తి, మిర్చి తోపాటు అపరాలు, మొక్కజొన్న పంటలు కూడా కొనుగోలు జరుగుతాయి. జిల్లా నుంచే కాకుండా పొరుగున ఉన్న మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాలతోపాటు ఆంధ్రాలోని కృష్ణా జిల్లాల నుంచి ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు ఉత్పత్తులు వస్తాయి. ఖమ్మం జిల్లాలో లక్షకు పైగా హెక్టార్లలో పత్తి, 65వేల హెక్టార్లలో వరి, 9వేల హెక్టార్లలో పెసర, మరో 9వేల హెక్టార్లలో మొక్కజొన్న, 5వేల హెక్టార్లలో కంది పంటలతోపాటు మిర్చి సుమారు 25 వేల హెక్టార్లకుపైగా సాగవుతోంది. రైతులు పండించే పంటల కొనుగోళ్లు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ నుంచే జరుగుతాయి. దశాబ్దాల చరిత్ర కలిగిన ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు, దళారులు, కమీషన్ ఏజంట్లదే హవా నడుస్తోంది. అంతా రింగ్‌గా మారడంతో వారు చెప్పిన రేటుకే రైతులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఈ-నామ్ అమలులోకి వస్తే ఈ పరిస్థితి మారే అవకాశముంటుందని రైతులు ఆశించారు. ఈ విధానంలో రైతు మార్కెట్‌కు తీసుకొచ్చిన పంటను రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఉన్న వ్యాపారులు కూడా నాణ్యతను బట్టి, ధరను బట్టి కొనుగోలు చేసే సౌలభ్యం ఉంది. తద్వారా దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో, ఏ మార్కెట్‌లో రైతులు పండించిన వ్యవసాయ పంటలకు ధర లభిస్తుందో ఆ ధర ఇక్కడ కూడా అమలయ్యే అవకాశం ఉంది. ఈ-నామ్ పద్ధతిలో వ్యవ సాయ మార్కెట్‌కు రైతు పంట తీసుకురాగానే ఆ రైతు వివరాలతోపాటు పంట వివరాలు, లాట్ నెంబర్, పంట గ్రేడ్, నాణ్యత గ్రేడ్, వ్యాపారులు కొనుగోలు చేసిన విలువ, రైతులకు రావాల్సిన సొమ్ము వివరాలు అంతా క్షణాల్లోనే జరిగిపోతుంది.





ఈ-నామ్ అమలు చేస్తాం

మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో త్వరలోనే ఈ-నామ్ అమలు చేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం నుంచి ఈ-నామ్ అమలు చేద్దామనుకున్నప్పటికీ కంప్యూటర్లు రానందున వాయిదా వేశామని, జీఎస్టీ వల్ల కంప్యూటర్ల కొనుగోలు టెండర్ రద్దయిందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఈ-నామ్ పద్ధతిలో రైతుల ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు పట్టుదలతో ఉందని, తద్వారా మార్కెట్‌కు కూడా ఆదాయం పెరుగుతుందని తెలిపారు. వ్యాపారులు, రైతులకు ఈ-నామ్ అమలుపై అవగాహన కల్పించామని, ఇందులో వారికున్న అపోహలను కూడా తొలగించామని, అభ్యంతరాలుంటే పరిష్కరిస్తామని వివరించారు.

ఈ-నామ్‌లో లైసెన్స్ వ్యాపారికే అవకాశం..

ఈ-నామ్ అమలైతే ప్రతీ వ్యాపారి ఖచ్చితంగా లైసెన్స్ పొంది ఉండాలి. లైసెన్స్ లేని వ్యాపారులు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉండదు. ఆ లైసెన్స్‌పైనే ఇతర ప్రాంతాలకు కొనుగోలు చేసిన పంటలను ఎగుమతి చేసుకునే సౌలభ్యం ఉంటుంది. అయితే కొందరు వ్యాపారులు రైతులు అమ్మిన పంటను ఈ-మార్కెటింగ్ పద్ధతిలో వేరే ప్రాంత వ్యాపారి కొనుగోలు చేస్తే రైతులకు డబ్బులు ఎలా వస్తాయని రైతులకు భద్రత ఏంటని ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ-మార్కెటింగ్ పద్దతిలో ఎప్పటినుంచో పొగాకు ఉత్పత్తులను వేలంలో వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. రైతులు అమ్మిన పొగాకుకు మధ్యవర్తిగా పొగాకుబోర్డు ఉండి వ్యాపారుల నుంచి సొమ్ములు వసూలు చేసి రైతులకు అందిస్తోంది. ఇందుకు పొగాకు వ్యాపార కంపెనీలు బ్యాంకు గ్యారంటీలు సమర్పించి కొనుగోలు చేయడం జరుగుతుంది. ఇదే విధంగా ఈ-నామ్ పద్ధతిలో వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారుల నుంచి బ్యాంకు గ్యారంటీలు తీసుకుంటే పరిష్కారం ఉంటుంది. ఏది ఏమైనా వ్యవసాయ సీజన్ మొదలైనందున త్వరలోనే పత్తిసీజన్ రాబోతున్నందున ఖమ్మంవ్యవసాయ మార్కెట్‌లో ఈ-నామ్ కొనుగోళ్లు ప్రారంభించి పకడ్బందీగా చర్యలు తీసుకుంటే రైతులకు మార్కెట్‌లో ఆదాయం లభించే అవకాశం ఉంది. ఇటీవల మిర్చి మార్కెట్‌లో జరిగిన ఘర్షణలు, మార్కెట్‌పై దాడి సంఘటనను దృష్టిలో ఉంచుకుని ఈ-నామ్ అమలుకు శ్రీకారం చుడితే ఎటువంటి ఘర్షణలు తెలెత్తే అవకాశం ఉండదు.

రామాలయంలో మళ్లీ బాపు చిత్రాలు

- రెండేళ్ల తరువాత రామాయణ చిత్రాల ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బాపు రామాయణ చిత్రాలు మళ్లీ భక్తుల ముంగిటకు వచ్చాయి. రామాలయ ప్రాంగణంలోని చిత్ర కూట మండపంలో వీటిని భక్తులు దర్శించుకునేందుకు వీలుగా అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ముళ్లపూడి వెంకటరమణ రచించిన రామాయణానికి ప్రముఖ చిత్రకారుడు బాపు అందమైన బొమ్మలు గీశారు. దానికి మరింత శోభను తీసుకొచ్చారు. వీటిని తొలుత మిథిలా స్టేడియం ప్రాంగణంలోని డార్మిటరీ హాల్లో ఏర్పాటు చేశారు. 2009 అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. రామాలయాన్ని దర్శించిన భక్తులు స్వామి వారి దర్శనంతో పాటు భద్రాద్రి క్షేత్ర చరిత్ర, రామాయణ ప్రాశస్త్యం తెలుసుకునేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేశారు. అయితే, ఆ ప్రాంగణం తరచూ వర్షాకాలంలో నీట మునుగుతుండడంతో అధికారులు వాటిని తొలగించారు.వాటిని మరలా ఏర్పాటు చేయకుండా రెండేళ్లపాటు కాలం గడిపారు. అధికారుల ఉదాసీనతపై 'ఆంధ్రజ్యోతి'లో అప్పట్లో కథనం సైతం ప్రచురితమైంది. ఈక్రమంలో భద్రాచలం దేవస్థానం ఈవో కె. ప్రభాకర్ శ్రీనివాస్ బాపు చిత్రాలకు మళ్లీ మోక్షం కల్పించారు. ఇదిలా ఉండగా దేవస్థానం అధికారులు ఇటీవల రామాయణం ఇతివృత్తంగా ఉన్న చిత్రాలు రామాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. బాపు చిత్రాలు చిట్రకూట మండపంలో తాజాగా ఏర్పాటు చేస్తున్నారు. మరో రెండు నెలల్లో మాస్టర్‌ప్లాన్ అమల్లో భాగంగా అబివృద్ధి పనులు చేపట్టనుండడంతో మళ్లీ వీటిని తొలగించే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సారి మళ్లీ వీటిని ఎక్కడ ఏర్పాటు చేస్తారనేది తేలాల్సి ఉంది.



బాపు చిత్రాలను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

వెంగళప్ప : అవును

టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.

టీచర్ : మరి!

వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి





10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్



దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.





దారి కనుక్కోండి

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3. నయనం

జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR

కొంటె ప్రశ్న : 'ద్ర' అక్షరం.

'శౌచ'నీయం?

● మరుగుదొడ్ల నిర్మాణం సరే..
● బిల్లుల మంజూరు ఎప్పుడో?

బూర్గంపాడు/ ఇల్లెందుటౌన్: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అధికారుల సూచన మేరకు అప్పులు తెచ్చి మరుగుదొడ్లు నిర్మించుకున్నామని తీరా బిల్లులు చెల్లింపులో రిక్తహస్తంగా చూపుతుండటంతో ఏం చేయాలో పాలుపోవడం లేదని వాపోతున్నారు. జిల్లావ్యాప్తంగా లక్ష్యానికి దగ్గరగా మరుగుదొడ్ల నిర్మాణం జరిగినప్పటికీ లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది.

అప్పులు చేసి..

'వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి. ఇందుకు ప్రభుత్వం రూ.12వేలు చెల్లిస్తోందని' అధికారులు పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రచారం కూడా చేశారు. నిజమేనని నమ్మిన లబ్ధిదారులు బయట అప్పు తెచ్చి మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. బిల్లులు ఇస్తామని చెప్పడంతో బ్యాంకుల్లో ఖాతాలు కూడా తెరిచారు. అయినప్పటికీ ఇంతవరకూ రుపాయి కూడా జమ కాలేదు. అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా ప్రయోజనం లేకుండా పోతోందని లబ్ధిదారులు అంటున్నారు.

ఇసుక ఏదీ?

అధికారులు నూరు శాతం లక్ష్యంగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచిస్తున్నారు. కానీ జిల్లాలో ఇసుకపై పోలీసులు విధిస్తున్న ఆంక్షలు లబ్ధిదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. అక్రమార్కులపై అవ్యాజ ప్రేమ చూపే పోలీసులు.. లబ్ధిదారుల విషయంలో మాత్రం కఠినంగా వ్యవహరిస్తున్నారు. గత్యంతరం లేక వేరే ప్రాంతం నుంచి రూ. వేలు వెచ్చించి ఇసుకను లబ్ధిదారులు కొనుగోలు చేస్తున్నారు.

కొండెక్కిన సామగ్రి ధరలు..

మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12 వేలు మాత్రమే ప్రభుత్వం మంజూరు చేస్తోంది. కానీ ఇది ఏమూలకూ సరిపోవడం లేదని లబ్ధిదారులు అంటున్నారు. మరుగుదొడ్డి నిర్మాణానికి రెండు ట్రక్కుల ఇసుక అవసరం పడుతోంది. పన్నెండు బస్తాల సిమెంట్, అర ట్రక్కు కంకర, క్వింటా ఇనుము, పన్నెండు ఓడలు(ఓరలు) పైపులు, ఫ్లష్.. నిర్మించిన మేస్త్రికి చెల్లించే నగదును లెక్కేసుకుంటే రూ.28 వేల వరకు అవుతోందిన లబ్ధిదారులు అంటున్నారు. తీరా అప్పులు చేసి మరుగుదొడ్డి నిర్మించుకున్నా.. ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

ఇదీ జిల్లాలో పరిస్థితి

ఇల్లెందు మునిసిపాలిటీలో ఇప్పటికే మరుగుదొడ్ల నిర్మాణం 94.47 శాతం పూర్తియింది. మునిసిపాలిటీలో మొత్తం 1,464 మరుగుదొడ్ల నిర్మాణం కోసం దరఖాస్తులు రాగా 1152 అర్హత ఉన్నవిగా గుర్తించారు 1143 మరుగుదొడ్లను నిర్మించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి సుమారు రూ. 1.40 కోట్లు కేటాయించారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో 67.26 శాతమే పూర్తిచేశారు. మొత్తం మరుగుదొడ్ల నిర్మాణం కోసం 1082 దరఖాస్తులు రాగా మున్సిపల్ అధికారులు 328 దరఖాస్తులను అప్రూవల్ చేశారు. 292 దరఖాస్తులను పెండింగ్‌లో వుంచారు. 251 మరుగుదొడ్లను గ్రౌండ్ చేయగా స్టేజ్-1లో 41 మరుగుదొడ్లు ఉన్నాయి. మరుగుదొడ్ల నిర్మాణం కోసం సుమారు రూ. 8.45 కోట్లు కేటాయించారు. మణుగూరు మున్సిపాలిటీలో 1916 దరఖాస్తులు వచ్చాయి. 1785 దరఖాస్తులను అప్రూవల్ చేశారు. 91 మరుగుదొడ్లు గ్రౌండ్‌లెవెల్‌లో వున్నాయి. స్టేజ్-1లో 99 మరుగుదొడ్లు ఉన్నాయి. సుమారు 19.82 కోట్లను కేటాయించారు. ఇప్పటివరకు 72.3శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేశారు. పాల్వంచ మున్సిపాలిటీలో అత్యధికంగా 2,218 దరఖాస్తులు వచ్చాయి. 2,144 దరఖాస్తులు అప్రూవల్ చేశారు. 151 మరుగుదొడ్లు గ్రౌండ్‌లెవెల్‌లో ఉండగా 1014 మరుగుదొడ్లను పూర్తిచేశారు. సుమారు 4.90కోట్లను మరుగుదొడ్ల నిర్మాణం కోసం కేటాయించారు. ఈ నెలలో ఓడీఎఫ్‌ను నిర్ణీత సమయంలో ప్రకటించకపోతే ఆయా మునిసిపాలిటీలపై కొరడ ఝుళిపించేందుకు అధికారులు తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిసింది.



ఇల్లెందులో మరుగుదొడ్ల నిర్మాణాలు దృశ్యం

ఇల్లెందు మునిసిపాలిటీలో ఇప్పటికే మరుగుదొడ్ల నిర్మాణం 94శాతానికి రావడంతో స్థానిక అధికారులు అధిక ఉత్సాహంతో 100శాతం పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నారు. కొత్తగూడెం మునిసిపాలిటీ కమిషనర్‌ను ప్రభుత్వం సరెండర్ చేసేందుకు నిర్ణయించడంతో ఓడీఎఫ్ ప్రకటించడం కష్టంగానే మారింది.

లక్ష్యాన్ని పూర్తి చేస్తాం

ఇల్లెందు మునిసిపాలిటీ కమిషనర్ రవిబాబు

ఇల్లెందులో మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాన్ని అనుకున్న సమయంలోనే సాధిస్తాం. మున్సిపల్, మెప్మా సిబ్బంది అధికారులు సమష్టిగా మరుగుదొడ్ల నిర్మాణం కోసం తీవ్ర కృషి చేస్తున్నారు.. త్వరలోనే స్వచ్ఛ ఇల్లెందుగా ప్రకటిస్తాం.

బిల్లులు రాక ఇబ్బందులు

నాగలక్ష్మి, మోరంపల్లిబంజర



అధికారులు వచ్చి మరుగుదొడ్లను నిర్మించుకోవాలనుకున్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.12వేలను ఇస్తామని చెప్పారు. అప్పు చేసి మరుగుదొడ్డి నిర్మించుకున్నారు. కాని ఇంత వరకు బిల్లులు రాలేదు. కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకున్న అధికారులే లేరు.

క్యూ కడుతున్న పోస్టు గ్రాడ్యుయేట్లు

● బొగ్గు తట్టలు మోసేందుకు వెనుకాడని వైనం
● సింగరేణి బదిలీ ఫిల్లర్ ఉద్యోగాలకు భారీగా దరఖాస్తులు

ఇల్లెందు : బొగ్గును తట్టలతో మోసి లాడీసుల్లో నింపే బదిలీ ఫిల్లర్ల ఉద్యోగాలకు గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. సింగరేణి కాలరీస్ సంస్థ బొగ్గగనుల్లో పనిచేసేందుకు పూర్తిగా గిరిజనులకు రిజర్వ్ చేసిన 665 బదిలీ ఫిల్లర్ల ఉద్యోగాల నియామకాలు ప్రారంభించింది. సెప్టెంబర్ 2వరకు దరఖాస్తులు చేసుకునేందుకు గడువు విధించింది. అయితే ఎస్ఎస్‌సీ విద్యార్హతలు కలిగిన గిరిజన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.. కాగా ఈ ఉద్యోగాలకు డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఎంటెక్ చదివిన గిరిజన నిరుద్యోగులు దరఖాస్తుండటం గమనార్హం. నియామకాలు కేవలం పదోతరగతి స్థాయి తెలుగు మీడియం రాతపరీక్ష ద్వారా జరుపుతోంది. దీంతో నిరుద్యోగంతో తల్లడిల్లుతున్న పట్ట భద్రులు కుటుంబ పోషణ కోసం తమ జీవనోపాధి కోసం ఏదో ఒక ఉద్యోగం సంపాదించుకోవాలన్న తపనతో క్యూ కడుతున్నారు. సింగరేణి వ్యాపితంగా 532 బదిలీ ఫిల్లర్ ఉద్యోగాలను కోల్‌బెల్ట్ జిల్లాల స్థానికులకు 80శాతం రిజర్వ్ చేయగా, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన నాన్‌లోకల్ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకునేందుకు 20శాతం పోస్టులను నిర్ధేశించారు. ఫలితంగా 133 ఖాళీలను ఓపెన్ కాంపిటీషన్‌లో నాన్‌లోకల్ అభ్యర్థులతో భర్తీ చేయనుండటంతో ఇంటర్నెట్ సెంటర్‌ల వద్ద ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించేందుకు బారులు తీరుతున్నారు.

రామయ్యకు ఘనంగా నిత్య కల్యాణం

భద్రాచలం: సీతారామచంద్రస్వామికి బుధవారం నిత్యకల్యాణం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకు రాగా సహస్రనామార్చనతొలుత నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కంకణధారణ, యజ్ఞోప వీతధారణ, యోక్త్రబంధనం, కన్యాదానం, జీల కర్రబెల్లం, మాంగల్య దారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.



నిత్య కల్యాణంనిర్వహిస్తున్న దృశ్యం

నేడు రామయ్యను దర్శించుకోనున్న ఒడిశా మాజీ సీఎం

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామిని ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గోమాంగో గురువారం దర్శించుకోనున్నారు. ఇప్పటికే ఆయన బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ పీఎస్‌పీడీ అతిథి గృహానికి చేరుకొన్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. ఆయనతో పాటు విశ్రాంత ఐఏఎస్ అధికారి రామచంద్రు రానున్నారు.

ఎన్నాళ్లీ దారిద్ర్యం!

● రోగమొస్తే జడ్డీలే దిక్కు
● బిక్కుబిక్కుమంటున్న గిరిజనులు





జ్వరపీడితుడిని వైద్యశాలకు తీసుకువెళ్తున్న దృశ్యం (ఫైల్), గర్భిణి కోసం అటవీ మార్గంలో ఎర్రంపాడు వెళ్తున్న 108

చర్ల: జిల్లాలోని గిరిజన గ్రామాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. కనీసం కాలినడక కూడా కష్టంగా మారింది. ఇక వర్షాకాలమయితే పరిస్థితి వర్ణణాతీతంగా ఉంది. అత్యవసర సమయంలో వైద్యం అందని దుస్థితి నెలకొంది. ఒక వైపు రహదారి లేక, మరోవైపు వాగులు పడి పరిస్థితి హృదయ విదారకరంగా మారుతుంది. ఇక పరిస్థితి విషమిస్తే ప్రాణాలు పోవాల్సిందే. ముఖ్యంగా గర్భిణిలు, పాము కాటుకు గురైన వారు, ఇతర రోగాల బారిన పడిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 108 గమ్యానికి చేరుకోలేక పోతుంది.

రహదారులు లేని గ్రామాలు ఇవే

ఉదాహరణకు చర్ల మండలంలోని కొన్ని గ్రామాలకు ఇప్పటికీ సరైన రహదారులు లేవు. ఎర్రంపాడు, బత్తిని పల్లి, బక్కచింతల పాడు, కొండెవాయి, కందిపాడు, కుర్కట్ పాడు, పులిగుండాల, కిష్టారంపాడు గిరిజనులు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చర్ల, సత్యనారాయణ పురం వైద్య శిబ్బంది వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. రోగికి అత్యవసర సమయంలో వైద్యం అందడం లేదు. రహదారి సౌకర్యం లేక వైద్యానికి తీసుకురాలేని పరిస్థితి నెలకొంది.

గర్భిణులకు కష్టాలు

గర్భిణుల కష్టాలు చెప్పతరం కాకుండా ఉన్నాయి. కాన్పు సమయం దగ్గర పడుతున్నా వైద్యశాలకు వెళ్ళక పోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. కాన్పు సమయం వచ్చినప్పుడు రోడ్డు సౌకర్యం లేక జెడ్డీ కట్టి, లేదా సైకిల్‌పై ప్రదాన రహదారి వరకు తీసుకెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఈ లోపు రోగికి ఏదైనా జరగరానిది జరిగితే అంతే సంగతులు.

అడవిలో నరకయాతన

తాజాగా చర్ల మండల పరిధిలోని ఎర్రంపాడుకు చెందిన మడకం బిందు అనే గిరిజన మహిళ మంగళవారం ప్రసవం కోసం తీవ్ర ఇబ్బందులు పడింది. ఒక్కసారిగా నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు కాన్పు కోసం సత్యనారాయణపురం వైద్యశాలకు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. రోడ్డు సౌకర్యం లేక జెడ్డీ కట్టి ఆమెను తీసుకు వచ్చారు. ఇదే క్రమంలో ఆమెకు ప్రసవం జరిగింది. అడవిలో నరకయాతన అనుభవించింది. సరైన రోడ్డు లేక పోవడంతో 108 వాహనం ఎర్రంపాడు గ్రామం వెళ్లలేకపోయింది. మార్గం మధ్యలో 108 సిబ్బంది ఆమెకు వైద్యం అందించారు.

ఇలాంటి ఘటనలు అనేకం

గతంలో కూడా రహదారి సౌకర్యం లేక రోగులను, గర్భిణులను జెడ్డీలు కట్టి తీసుకుని వచ్చారు. ఎర్రంపాడు కు చెందిన ఓ మహిళ ప్రసవ వేదనతో బాధపడుతుంటే జెడ్డీపై వైద్యశాలకు తీసుకుని వచ్చారు. బత్తినిపల్లికి చెందిన ఓ యవకుడు జ్వరంలో భాదపడుతుంటే ఇలానే జెడ్డీపై మోసుకుని వెళ్లారు. చర్ల మండలంలో ఇలాంటి ఘటనలు అనేకం జరిగాయి. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పాలకులు రహదారులు లేని గ్రామాల్లో రోడ్లు నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.

సీఎండీ ఆఫీస్, హైదరాబాద్ 040-23393746
సీఎండీ ఆఫీస్, కొత్తగూడెం 08744-245601
డైరెక్టర్ ఫైనాన్స్ & పీఏడబ్ల్యూ 08744-243021
హలో..సింగరేణి
డైరెక్టర్ ఆపరేషన్స్ 08744-242328
డైరెక్టర్ పీఏడబ్ల్యూ ఆఫీస్ 08744-245606
డైరెక్టర్ ఈ అండ్ ఎం 08744-245005
డైరెక్టర్ పీపీ 08744-242602
జీఎం పర్సనల్ ఐఆర్ 08744-245967

'వారసత్వ హామీని నిలబెట్టుకోని టీబీజీకేఎస్'



7ఎల్ ఈపీలో మాట్లాడుతున్న హెచ్‌ఎంఎస్ నాయకుడు దశరథంగౌడ్

యైటింక్లయిన్‌కాలనీ: వారసత్వ ఉద్యోగాలపై ఇచ్చిన హామీని టీబీజీకేఎస్ నిలబెట్టుకోలేదని హెచ్‌ఎంఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు దశరథం ఆరోపించారు. బుధవారం 7ఎల్ ఈపీలో జరిగిన గేట్‌మీటింగ్‌లో వీరస్వామి, యాదగిరి సత్తయ్యలతో కలసి మాట్లాడారు. జాతీయసంఘాలే వీఆర్‌ఎస్ పోగొట్టాయని చెప్తున్న వెంకట్రావ్ మొన్నటిదాక అక్కడ పనిచేయలేదా అని ప్రశ్నించారు. టీబీజీకేఎస్‌కు వీఆర్‌ఎస్ తెచ్చే సత్తాలేదనే జాతీయ సంఘాలు సమ్మెకు దిగాయని పేర్కొన్నారు. యాజమాన్యంతో కలసి సమ్మె విఫలం చేయడానికి టీబీజీకేఎస్ విఫలయత్నం చేసిందని ఆరోపించారు. వెంకట్రావ్ చైర్మన్‌పై ఒత్తిడి చేసి తమను బదిలీ చేయించినట్టు దశరథం ఆరోపించారు. లాభాల వాటా ఎగ్గొట్టడానికి ఈ ఏడాది రూ.356 కోట్ల నష్టం వచ్చినట్టు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ మీటింగ్‌లో ప్రతాప్‌రావు, మదునయ్య, రామయ్య, పెరుమయ్య, ఆరిఫ్, లక్ష్మయ్య, సత్యనారాయణరెడ్డి, మొగిలిలు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు

● ఏజీఎం ఫణికుమార్

శ్రీరాంపూర్: సింగరేణి కార్మికులు కష్టపడి పని చేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని ఏజీఎం ఫణికుమార్ పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కె-8గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులకు సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్ పత్రాలు అందజేసి మాట్లాడారు. ఆర్కె-8గనిలో ఈ సంవత్సరం కూడా నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలన్నారు. కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. అనంతరం అధిక ఉత్పత్తికి కృషి చేసిన కార్మికులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏజెంట్ జాన్‌ఆనంద్, గని మేనేజర్ శ్రీనివాస్‌చారి, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఎస్‌ఓ విజయ్‌కుమార్, పిట్ ఇంజనీర్ భీమయ్య పాల్గొన్నారు.

జేఎంఈటీలకు బీ గ్రేడ్ ఇవ్వాలి

● ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి సమ్మయ్య



కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న సమ్మయ్య

శ్రీరాంపూర్: జేఎంఈటీలకు సంబంధించి ఐదు సంవత్సరాల బాండును తొలగించి గత అగ్రిమెంట్లకు అనుకూలంగా రెండు సంవత్సరాలకు బీగ్రేడ్ ఇవ్వాలని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కె-6గనిని సందర్శించి నూతనంగా బాధ్యతలు చేపట్టిన జేఎంఈటీలు, బదిలీ వర్కర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జేఎంఈటీల, బదిలీ వర్కర్ల సమస్యలపై ఈ నెల 20న నర్సయ్య భవన్‌లో సమావేశం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. షాట్‌ఫైరర్‌గా పూర్తిస్థాయిలో వీరి సర్వీసును వాడుకుంటున్నందున ఇన్సెంటివ్, ఓటీ సౌకర్యం కల్పించాలన్నారు. రిజెక్టెడ్ క్వార్టర్లు కాకుండా వీరికి క్వార్టర్ సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు. ఇతర మైనింగ్ సూపర్‌వైజర్ల మాదిరిగా సర్వీసు చేసుకుంటున్నందున లీవులు, ఎల్‌టీసీ తదితర సౌకర్యాలు పర్మినెంట్ మైనింగ్ ఉద్యోగిలాగా కల్పించాలన్నారు. పై చదువులకు ఎన్‌ఓసీ ఇవ్వాలని పేరొకన్నారు. బదిలీ వర్కర్లకు 190మస్టర్లు కాగానే ప్రమోషన్ కల్పించాలన్నారు. అదనపు ఎస్‌డీఎల్ ఆపరేటర్‌గా వాడుకుంటున్న వీరికి 4లేదీ 5వ క్యాటగిరి యాక్టింగ్ ఇవ్వాలన్నారు. మైనింగ్ సూపర్‌వైజర్ ట్రైనింగ్ కల్పించి వారికి ప్రమోషన్ కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి ల్యాగల శ్రీనివాస్, ఇమ్మడిచెట్టి రాంచందర్, డీకొండ మల్లయ్య, సదానందం, పర్వతాలు, బూర్ల సత్యనారాయణ, రాయనర్సు ఉన్నారు.

కొలిక్కి వచ్చేనా..

● నేడు రేపూ వేజ్‌బోర్డ్ సమావేశాలు

ఇల్లెందు: బొగ్గు పరిశ్రమ కార్మికులకు 10 వేజ్‌బోర్డ్‌ను ఖరారు చేసేందుకు ఈ నెల 17, 18వ తేదీల్లో రాంచిలో జేబీసీసీఐ సమావేశాలు జరుగనున్నాయి. ఇప్పటికే ఆరు పర్యాయాలు వేతన కమిటీ సమావేశాలు జరగ్గా 7వ పర్యాయం రాంచిలో వేజ్‌బోర్డ్ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లో వివిధ రాష్ట్రాల్లోని బొగ్గుగనుల యాజమాన్యాలు, కోల్‌ఇండియా అధికారులతోపాటు ఏఐటీయూసీ, బీఎంఎస్, సీఐటీయూ, హెచ్‌ఎంఎస్ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఐఎన్‌టీయూసీలో నెలకొన్న అంతర్గత విభేదాల మూలంగా ఆ యూనియన్ నేతలను వేజ్‌బోర్డ్ సమావేశాలకు ఆహ్వానించడంలేదు. వేజ్‌బోర్డ్ సమావేశాల్లో బేసిక్‌పై ఎలాంటి అవగాహన కుదరకపోవడం గమనార్హం. కోల్ ఇండియా యాజమాన్యం వేతనాల్లో కేవలం 18శాతం మాత్రమే పెరుగుదలను ప్రతిపాదిస్తుండగా కార్మిక సంఘాలు 50శాతం పెంపుదల జరగాలని కోరుతున్నాయి. 9వ వేజ్‌బోర్డ్‌లో వేతనాల్లో 25శాతం, అలవెన్స్‌ల్లో 4శాతం పెరుగుదల జరిగిందని కనీసం 30 నుంచి 40శాతం మేర 10వేజ్‌బోర్డ్‌లో వేతనాలు పెంచాలని వేజ్‌బోర్డ్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 10వ వేజ్‌బోర్డ్‌లో గత ఆరు సమావేశాల్లో గని కార్మికు పెన్షన్ పెంపుదల, పెన్షన్ పథకాన్ని పటిష్టం చేసేందుకు 7శాతం కేటాయింపులకు బొగ్గుగనుల యాజమాన్యాలు అంగీకరించడం, పోస్టు రిటైర్ట్‌మెంట్ మెడికల్ బెనిఫిట్ స్కీం వర్తింపులాంటి సమస్యలపై అవగాహన కుదిరింది. అయితే కీలకమైన గ్రాట్యుటీ పెంపుదలపై నేటి వరకు కనీస చర్చ కూడా జరగలేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గ్రాట్యుటిని 10 నుంచి 20 లక్షలకు కేంద్ర ప్రభుత్వం పెంచడంతో బొగ్గుపరిశ్రల్లోని కార్మికులు, ఉద్యోగులకు సైతం గ్రాట్యుటీని 20 లక్షలకు పెంచాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు రేపు జరుగనున్న జేబీసీసీఐ సమావేశాల్లో వేజ్‌బోర్డ్ చర్చలు ఏ మేరకు ఫలిస్తాయోనన్న ఉత్కంఠత బొగ్గుగని కార్మికుల్లో నెలకొంది. అయితే రాంచి సమావేశాల్లో మూల వేతనంపై ఫిట్‌మెంట్ బెన్‌ఫిట్‌పై ఒక అవగాహన కుదరవచ్చన్న భావనను వేజ్‌బోర్డ్ సం ఘాలు వ్యక్తం చేస్తున్నాయి. 10వేజ్‌బోర్డ్‌లో వేతన పెంపుదలకు కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుండటం, వేతన పెంపును కేవలం 18శాతానికే కుదిస్తున్న పరిణామాలపట్ల కార్మిక సంఘాలు తీవ్రనిరసన వ్యక్తం చేస్తున్నాయి. వేతన చర్చల్లో పురోగతి లేకుం టే సమ్మెలకు పూనుకోవాలన్న యోచనలో కార్మిక సంఘాలున్నాయి.

వేతనాల పెంపుపై కార్మికుల్లో ఉత్కంఠ

● నేటి నుంచి రాంచీలో పదో వేజ్‌బోర్డు సమావేశం ● గతం కంటే ఎక్కువగా పెంచాలని సంఘాల డిమాండ్

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: పదో వేజ్‌బోర్డులో ఎంత శాతం వేతనాలు పెరుగుతాయోనని కార్మికులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాంచీలో కోల్ ఇండియా సీఎండీ సుతీర్థ భట్టాచార్య అధ్యక్షతన గురు, శుక్రవారం జేబీసీసీఐ 10 (వేతన కమిటీ) సమావేశం జరగనుంది. పదో వేతన ఒప్పందం జూలై 1, 2016 నుంచి అమలు కావాల్సి ఉంది. పదో వేతన ఒప్పందం చర్చలు డిసెంబర్ 2016లో ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు జరిగిన చర్చలలో అసలు విషయమేమీ తేలలేదు.

రిటైర్ట్ కార్మికుల మెడికల్ స్కీం..

ఇక రిటైర్డ్ అయిన కార్మికులకు తొమ్మిదో వేతన ఒప్పందంలో చేసుకున్న మెడికల్ స్కీంలో సాధారణ జబ్బులకు రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు పెంచేందుకు అంగీకరించారు. గుండె, క్యాన్సర్, పక్షవాతం, మూత్రపిండాలు తదితర వ్యాధులతో పాటు సీరియస్ యాక్సిడెంట్, మోకాళ్ల చిప్పల మార్పిడిలను కూడా చేర్చి జబ్బులకు రూ.10 లక్షల సీలింగ్‌ను ఎత్తివేసి ఎంత ఖర్చయినా భరించే విధంగా జేబీసీసీఐ-10లో ఆమోదించారు. ఈ స్కీం రిటైర్డ్ అయిన కార్మికుడు, అతని భార్య వారిపై ఆధారపడ్డ వికలాంగులైన కుటుంబ సభ్యులకు వర్తిస్తుంది. సింగరేణిలో రెఫరల్ ఇబ్బందులను తొలగించడానికి హెల్త్‌కార్డులు ఇస్తారు. దుర్వినియోగం కాకుండా ఆధార్‌తో అనుసంధానం చేస్తారు. పై సవరణలు, ఒప్పందంలోని అంశాలు జూలై 2016 నుంచి అమలు చేస్తారు.

రూ.40 వేల కోట్ల నిధులతో పెన్షన్ ట్రస్ట్ నడుస్తుందని, దీనిని ఇలాగే కొనసాగిస్తే ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన కార్మికులకు, భవిష్యత్తులో దిగిపోయే వారికి పెన్షన్ ఇవ్వడంలో 2020 తర్వాత సంక్షోభంలో పడిపోతుందని కోలిండియా పేర్కొంది. ఈ సంక్షోభం నుంచి బయట పడటానికి బొగ్గు అమ్మకంపై ప్రతీ టన్నుకు రూ.20లు యూనియన్లు కోరితే యాజమాన్యం రూ.15 ఇవ్వడానికి అంగీకరించింది. ఈ ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిన నేపథ్యంలో ప్రతి కార్మికుడి జీతంపై 14 శాతం రికవరీ చేస్తే తప్ప పెన్షన్ కొనసాగే పరిస్థితి లేదు. దీంతో యాజమాన్యం పెట్టిన ప్రతిపాదన 7శాతం కార్మికుడు భరించాలనే ఒప్పందానికి యూనియన్లు వచ్చాయి. దీనిని జూలై 2016 నుంచి వర్తింపజేస్తున్నారు. దీని వల్ల కార్మికుడిపై అదనంగా 2.09 శాతం భారం పడనుంది. పెన్షన్‌ను కొనసాగించడానికి ఇంతకన్నా మార్గం మరొకటి లేదని మిగతా అంశాలు బోర్డ్ ఆఫ్ ట్రస్టీ (బీఓటీ)లో నిర్ణయిస్తారని యూనియన్లు పేర్కొన్నాయి.

కోలిండియాలో రిజర్వ్ ఫండ్ (ప్రతీ సంవత్సరం లాభాలలో నుంచి రిజర్వ్ చేసిన నిధి) రూ.55,000 కోట్లు ఉంది. కేంద్ర ప్రభుత్వం జేబీసీసీఐ చర్చల సందర్భంగా ఈ నిధిని తీసుకోవడం జరిగింది. దీంతో కోలిండియా ఆర్థిక సంక్షోభంలో పడింది. కేంద్రం అన్ని ప్రభుత్వ రంగ సంస్థల అధికారులకు పది సంవత్సరాల కాలపరిమితితో కేవలం 15శాతం మాత్రమే వేతనాలు పెంచుతామని సిఫార్సులను చేయడం జరిగింది. కార్మికుల పట్ల కూడా అదే విధానాన్ని అవలంభిస్తోంది. కోలిండియా యాజమాన్యం, జేబీసీసీఐ-10 (వేతన కమిటీ) చర్చల సందర్భంగా నాలుగు సార్లు రూ.3వేల ప్యాకేజీనే అంటే 7శాతం పెరుగుదల మాత్రమే ఉంటుందని చెబుతూ వచ్చింది. యూనియన్ల హెచ్చరిక మేరకు రూ.5 వేల ప్యాకేజీని అంటే 14 శాతం పెరుగుదలతో అలవెన్స్‌లు కలిపి 18.2 శాతం పెరుగుదలను ముందుకు తెచ్చింది. గత వేతన ఒప్పందాలలో బెన్‌ఫిట్‌ను లెక్కించకుండా (బేసిక్ ప్లస్ ఎస్‌డీఏ ప్లస్ బోనస్) మొత్తంపై కాకుండా కేవలం బేసిక్ మరియు వీడీఏ పైన మాత్రమే పెరుగుదల చూపిస్తూ మోసం చేయడానికి చూసే ప్రయత్నాలను యూనియన్లు తిప్పికొట్టాయి. చివరకు పాత పద్ధతిలో 25శాతం మరియు 4 శాతం స్పెషల్ అలవెన్స్‌ల కంటే తక్కువగా పెంచితే ఒప్పుకునేది లేదని యూనియన్లు స్పష్టం చేశాయి. దీంతో కోలిండియా యాజమాన్యం బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని గత సమావేశంలో పేర్కొంది.

2016లో కోలిండియా, సింగరేణిలు కేంద్ర ప్రభుత్వానికి వివిధ ట్యాక్స్‌లు చెల్లించిన అనంతరం కూడా నికర లాభాలు రూ.15,340.13 కోట్లు ఉన్నాయి. ఇంత లాభాలలో ఉన్న సంస్థలలో ఆశించిన మేర వేతనాలు పెంచాలని యూనియన్‌లు కోరుతున్నాయి. ఈ సమావేశానికి సింగరేణి ప్రాంతం నుంచి వేతన కమిటి పర్మినెంట్ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య (ఏఐటీయూసీ) మంద నర్సింహరావు (సీఐటీయూ), ప్రత్యామ్నాయ సభ్యులు రియాజ్ అహ్మద్ (హెచ్‌ఎంఎస్), లట్టి జగన్మోహన్ (బీఎంఎస్)లు హాజరు కానున్నారు. ఐఎన్‌టీయూసీ నుంచి జనక్‌ప్రసాద్ కూడా ప్రత్యామ్నాయ సభ్యుడిగా ఉన్నప్పటికి ఆ యూనియన్ విషయం కోర్టులో ఉన్నందున వారికి సమావేశంలో ప్రవేశానికి అనుమతి లేదు. సింగరేణి డైరెక్టర్ పర్సనల్ ఆండ్ ఫైనాన్స్ జే పవిత్రన్‌కుమార్, జీఎం పర్సనల్ ఆనందరావులు కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

సీఐటీయూ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను బుధవారం ఓసీపీ-3 కృషిభవన్‌లో యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా డివిజన్ కార్యదర్శి ఉల్లి మొగిలి మాట్లాడారు. బొగ్గు పరిశ్రమల కార్మికులపై ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నట్టు పేర్కొన్నారు. 10వ వేతన ఒప్పందం ఆలస్యం కావడం, ప్రతి మూడేళ్లకు ఒకసారి పెరగాల్సిన పెన్షన్‌ను 1998 నుంచి పెంచకపోవడం వంటి కారణాలతో కార్మిక వర్గం నష్టపోతున్నట్టు మొగిలి తెలిపారు. బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ కంపెనీలకు అప్పచెప్పడంతో వాటి భవిష్యత్తు ప్రశ్నార్థకం కానున్నట్టు పేర్కొన్నారు. ఈనెల 21, 22 తేదీల్లో గోదావరిఖనిలో జరగనున్న రాష్ట్ర మహాసభల్లో ప్రస్తుతం కార్మికవర్గం ఎదుర్కొంటున్న సవాళ్ళు, హక్కుల



మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

సాధనకు అనుసరించాల్సి న వ్యూహాలపై చర్చించనున్నట్టు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎస్ వెంకన్న, శంకర్, రాజేషం, భూమయ్య, లక్ష్మీరాజం పాల్గొన్నారు.

'అధిక పని భారం మోపడం తగదు'

శ్రీరాంపూర్: జేఎంఈటీలపై అధిక పని భారం మోపడం తగదని ఏఐటీయూసీ బెల్లంపల్లి ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జ్ వంగరి రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కెన్యూటెక్ గనిని సందర్శించి జేఎంఈటీ, డిప్లొమోహోల్డర్ల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. జేఎంఈటీలలో గ్యాస్ టెస్టింగ్ లేకున్నా బ్లాస్టింగ్ చేయిస్తూ కన్వర్జెన్స్‌కి పంపిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి జేఎంఈటీలపై అధిక పనిభారం మోపకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రె నర్సయ్య, సారేందర్, నర్సయ్య, శాంతయ్య, చక్రపాణి, నారాయణ పాల్గొన్నారు.

ఇబ్బందులు తలెత్తకుండా పాఠ్యపుస్తకాల అందజేత: ఎంఈవో

అశ్వారావుపేట రూరల్: మండలంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు తీసుకొచ్చామని ఎంఈవో పి.కృష్ణయ్య తెలిపారు. అశ్వారావుపేట ఎమ్మార్సీలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఆంగ్లమాధ్యమం విద్యార్థులకు కొంత పుస్తకాల కొరత ఉండగా జిల్లా విద్యాశాఖ అధికారులు మండలానికి పుస్తకాలను సరఫరా చేశారని తెలిపారు. విద్యార్థులకు అందజేస్తామని ఎంఈవో తెలిపారు.

మూడేళ్లూ ప్రజలపై భారాలే

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్

దమ్మపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మూడేళ్ల పాలన సామాన్య ప్రజలపై భారాలతోనే సాగిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏ.జే.రమేష్ విమర్శించారు. ఆపార్టీ దమ్మపేట మండల కార్యాలయంలో మోరంపూడి కేశవరావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ, గ్రామశాఖ కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ పాలనలో పెట్రోల్, డీజిల్, నిత్య అవసర వస్తువుల ధరలు నిత్యం పెరుగుతూనే ఉన్నాయన్నారు. అన్ని పదవులను కషాయి వ్యక్తులతోనే అలంకరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల వాగ్దానాలు మరచి పూటకోమాట మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సమావేశంలో ఆపార్టీ నాయకులు మోరంపూడి పుల్లారావు, లక్ష్మీనారాయణ, పిల్లి నాయుడు, మోరంపూడి శ్రీనివాసరావు, యండ్రాతి అప్పారావు, శోభన్‌బాబు, వేణు పాల్గొన్నారు.

'పిల్లలందరికి వేక్సిన్ అందించడమే లక్ష్యం'

నేటినుంచి మిజిల్స్ రుబెల్లా టీకా పంపిణీ కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్: పిల్లలకు తట్టు, ఇతర వ్యాధులు రాకుండా వైద్య శాఖ ఆధ్వర్యంలో గురువారం నుంచి మిజిల్స్ రుబెల్లా వేక్సిన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని, పిల్లలందరికీ వ్యాక్సిన్ అందించడమే లక్ష్యమని ప్రభుత్వ వైద్యులు హరీశ్, బి.ప్రసాద్ బుధవారం తెలిపారు. మండలంలో మొత్తం 14,236 మందికి టీకాలు వేయటమే లక్ష్యమన్నారు. వినాయకపురం పీహెచ్‌సీ పరిధిలో తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల వయస్సు కలిగిన చిన్నారులు 10,811మంది ఉన్నట్లు వైద్యులు ప్రసాద్ తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలో 12బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వచ్చే నెల 25వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. వేక్సిన్ వేసిన అనంతరం పిల్లలు రెండు గంటలపాటు అధికారుల పర్యవేక్షణలో ఉంటారన్నారు. అనంతారంలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తామని, ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

కూలిడబ్బులు ఎప్పుడిస్తరో..?

- నెలలుగా అందని ఉపాధి వేతనాలు
- అవస్థలు పడుతున్న కూలీలు
- పట్టించుకోని అధికారులు

అశ్వారావుపేట రూరల్: ఎండనక వాననక శ్రమించి పనులు చేస్తే వేతనాలు సకాలంలో అందక నానా అవస్థలు పడుతున్నారు ఉపాధి కూలీలు. కూలి డబ్బుల కోసం కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరుగుతున్నామని అధికారులు స్పందించడం లేదంటూ కూలీలు వాపోతున్నారు.

నెలలుగా అందని వేతనాలు

అశ్వారావుపేట మండలంలోని 16గ్రామ పంచాయతీల్లో 75 హేబిటేషన్లలో 13,128 జాబ్‌కార్డులు ఉన్నాయి. మొత్తం 29950 మంది పేర్లు నమోదు కాగా ప్రస్తుతం 15,294మంది పనులకు హాజరవుతున్నట్లు లెక్కలు చూపుతున్నాయి. మండలంలో జూన్, జులై నెలలకు సంబంధించి 5వేల మంది పనులు చేశారు. కానీ కూలీలకు నేటివరకు వేతనాలు అందలేదు. 10వేల పనిదినాలకు సంబంధించి డబ్బులు మంజూరు కావాల్సి ఉంది.

ఇబ్బందుల్లో కూలీలు

గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనులు చేసింది ఎక్కువగా గిరిజనులు, పేదలే. వీరందరికీ వేతనాలు అందకపోవటంతో కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వారానికి ఒకసారి వేతనాలు ఇచ్చే వారని ప్రస్తుతం నెలల తరబడి చెల్లింపులు చేయడం లేదని, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని వాపోతున్నారు. వచ్చే డబ్బులు కాస్తా తిరగటానికే సరిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమకు వేతనాలు వెంటనే అందేలా చూడాలని కూలీలు కోరుతున్నారు.



పనులు చేస్తున్న కూలీలు

నిధులు రావాల్సి ఉంది

శ్రీనివాసరావు, ఈజీఎస్, ఏపీవో

కూలీలకు చెల్లించాల్సిన నిధులను ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. కూలి డబ్బుల కోసం పేదలు కార్యాలయాలకు వస్తున్నా ఏమీ చేయలేని పరిస్థితి.

నెలన్నర వేతనం రావాలి

వెంకటేష్, రామన్నగూడెం



నెలన్నర పాటు ఉపాధి పనులు చేసినా నేటివరకు డబ్బులు చెల్లించలేదు. ఎపుడు అడిగినా అదిగో ఇదిగో అంటున్నారు.. కూలీమాత్రం చెల్లించటం లేదు. అధికారులు స్పందించి డబ్బులుమంజూరు చేయాలి.

సకాలంలో ఇస్తేనే ప్రయోజనం

రాజమ్మ, రామన్నగూడెం



ఉపాధిహామీ పనులు చేసి డబ్బుల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నాం. రెండు నెలల నుంచి డబ్బులు చెల్లించలేదు. సకాలంలో చెల్లిస్తేనే కదా ప్రయోజనం. వెంటనే కూలీ డబ్బులు చెల్లించాలి.

ప్రభుత్వ స్థలంలో అర్ధరాత్రి అక్రమ కట్టడాలు

తొలగించాలని తహసీల్దార్ ఆదేశం

కూల్చి వేస్తామంటూ హెచ్చరిక

అశ్వారావుపేట/ అశ్వారావుపేట టౌన్: అశ్వారావుపేట రెవెన్యూ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ స్థలంలో కొందరు వ్యక్తులు అర్ధరాత్రి ఇంటి నిర్మాణ పనులను చేపట్టడంపై తహసీల్దార్ వెంకటేశ్వర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గతంలో నాల్గవతరగతి ఉద్యోగుల కోసం కేటాయించిన కాలనీకి ఆనుకొని ఉన్న ప్రభుత్వభూమిలో ఐదుగురు వ్యక్తులు కొద్దికాలం క్రితం ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు. దీనిపై అప్పట్లోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఈ స్థలం ప్రభుత్వం స్థలంగా గుర్తించి నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసి, నిలిపివేశారు. కొంతకాలం పనులను ఆపివేసి వుంచిన ఆవ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి గృహాల నిర్మాణాలను గుట్టుచప్పుడు కాకుండా ప్రారంభించారు. ఈ విషయంపై స్థానికులు తహసీల్దార్‌కు సమాచారాన్ని అందజేశారు వీఆర్‌వోను పంపి నిర్మాణాలను నిలిపివేయాలని ఆదేశాలు పంపినప్పటికి ఆ వ్యక్తులు యధావిధిగా పనులను కొనసాగించారు. దీంతో బుధవారం ఉదయం తహసీల్దార్ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, వెంటనే పనులు నిలిపివేసి, తొలగించాలని, లేకుంటే తానే కూల్చివేస్తామంటూ హెచ్చరించారు. దీంతో తాత్కాలికంగా రాత్రి చేపట్టిన పనులను సొంతంగా తొలగించడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది.



అక్రమ నిర్మాణం

సినీగేయ రచయితగా..

బాలప్రసాద్‌కు అవకాశం

అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లిలోని గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న బాలప్రసాద్‌కు సినీగేయ రచయితగా అవకాశం లభించింది. సినీడైరెక్టర్ దగ్గు రామచంద్రారెడ్డి బుధవారం స్థానిక శివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాలప్రసాద్ తన వద్దవున్న సినిమా కథనాన్ని దర్శకుడు రామచంద్రారెడ్డికి వివరించారు. ఆయన కథపై స్పందించిన రామచంద్రారెడ్డి ప్రొడక్షన్ నెం.2 సినిమా తీసేందుకు అంగీకరించారు. బాలప్రసాద్ పలు గేయరచనలు చేసి అభినందనలు పొందారు. మెగాస్టార్ చిరంజీవి 150వ సినిమాగా పలు కథలు ఆయనకు వినిపించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. పట్టుదలతో తాను రచించిన కథను దర్శకుడు రామచంద్రారెడ్డికి వినిపించి సఫలీకృతులయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడు రామచంద్రారెడ్డి అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని వారికి తన సినిమాలో నటించేందుకు అవకాశం కల్పించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా బాలప్రసాద్‌ను గురుకుల పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు అభినందించారు.



సినీడైరెక్టర్ రామచంద్రారెడ్డితో బాలప్రసాద్

వికలాంగుడికి గ్రామస్థుల సాయం

అశ్వారావుపేట రూరల్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన వికలాంగ యువకుడికి మహిళలు తమ వంతుగా ఆర్థికసాయం అందించారు. మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన తోడం సురేశ్ కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా వైద్యులు కుడికాలు కొంతభాగాన్ని తీసేశారు. గిరిజన కుటుంబానికి చెందిన సురేశ్ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావటంతో నారాయణపురం కాలనీకి చెందిన సత్యావతి, ఆకుల రమేశ్ దంపతులు, దుర్గారావు, శివ, వీరకృష్ణ, మరికొందరు యువకులు తమ వంతుగా రూ.రెండువేలు, క్వింటా బియ్యాన్ని బుధవారం కుటుంబసభ్యులకు అందించారు. ఇప్పటికే చిన్నంశెట్టి శోభనాద్రి, వెంకమ్మ వృద్ధ దంపతులు వైద్యఖర్చుల నిమిత్తం తమ వంతు సాయంగా రూ.10వేల ను సురేశ్‌కు అందించారు. దాతలు తనకు సాయంజేసి ఆదుకోవాలని సురేశ్ కోరుతున్నాడు.



నగదు అందజేస్తున్న గ్రామస్థులు

సమస్యలు పరిష్కరించాలని

తపాల ఉద్యోగుల నిరసన

అశ్వారావుపేట టౌన్: గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అఖిలభారత గ్రామీణ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు బుధవారం స్థానిక తపాల కార్యాలయం ముందు సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహ జీడీఎస్ కమిటీ నివేదికలను అమలు చేయాలని, ఎనిమిది గంటలు పనితోపాటు సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుబ్రమణ్యేశ్వారావు, దుర్వాసరావు, ఎండీ.ఫైజుద్దీన్, యాకూబ్ ఆలీ, పాశం రామరావు, వెంకటేశ్వరావు, లాల్‌అహ్మద్ పాల్గొన్నారు.

తుమ్మలను కలిసిన గండుగులపల్లి గ్రామస్థులు

దమ్మపేట: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆయన స్వగ్రామం గండుగులపల్లికి చెందిన పలువురు బుధవారం హైదారాబాద్‌లో కలిశారు. మంత్రి అనారోగ్యంతో హైద్రాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. మంత్రిని కలిసిన వారిలో టీఆర్ఎస్ గండుగులపల్లి గ్రామ అధ్యక్షుడు, మంత్రి బాల్య స్నేహితుడు కోటగిరి బుజ్జి, కాసాని నాగప్రసాద్, తదితరులు ఉన్నారు.



తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడుతున్న గండుగులపల్లి గ్రామస్థులు

ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్న ప్రభుత్వాలు: సీపీఐ

ములకలపల్లి: ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేస్తూ మభ్యపెడుతూ, ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నరాటి ప్రసాద్ అన్నారు. బుధవారం ములకలపల్లిలో జరిగిన సీపీఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో చిట్టి బాబు, కొర్సా భద్రం, పూనెం రాంచందర్, గజ్జల సందీప్, పఠాన్ ఖాసీం, భద్రం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగిగా రేంజర్ సత్యప్రసాద్

ములకలపల్లి: ములకలపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి సత్యప్రసాద్ హరిత హారం లక్ష్యాన్ని సాధించినందుకు ఉత్తమ ఉద్యో గిగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మంగళవారం కొత్తగూడెంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సత్య ప్రసాద్‌కు ఉత్తమ ఉద్యోగిగా రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి పద్మారావు గౌడ్, ప్రశంసా పత్రాన్ని అందజేసి సన్మానించారు.

ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి: ఎంపీడీవో

చంద్రుగొండ: మండలంలోని గుర్రాయిగూడెం పంచాయతీని బహిరంగ మల విసర్జన నిర్మూలన ప్రాంతంగా తీర్చిదిద్ది, ఆదర్శంగా నిలపాలని బుధవారం బెండలపాడు గ్రామంలో అధికారులు, గ్రామస్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి మంజూరైన నిర్మాణాలకు ఎంపీడీవో మహలక్ష్మీ భూమి పూజ చేశారు.

అశ్వారావుపేట టౌన్: బహిరంగ మలవిసర్జన నిర్మూలనే లక్ష్యమని అశ్వారావుపేట సర్పంచ్ పుల్లయ్య అన్నారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛభారత్‌పై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. ఈవో దేవర కుమార్, ఈజీఎస్ ఈసీ రామచంద్రరావు, ఉపసర్పంచ్ నాగముత్యం పాల్గొన్నారు.

‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హా
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే

3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఉహూరు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి

4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహాలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. 2017లో లండన్ వేదికగా జరిగిన ‘ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్’ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ‘నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్’ ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే ‘ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)’ కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన

10. 2017 నవంబరు 28న జరిగే ‘ప్రపంచ భాగస్వామ్య సదస్సు’కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం ‘ఈ-శక్తి’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ

15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)

16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ‘ప్రపంచ ఏనుగుల దినోత్సవం’ సందర్భంగా ‘గజయాత్ర’ ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. ‘ఏనుగుల దినోత్సవం’ ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన ‘క్యూరియాసిటీ’ రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా

22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో ‘ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్’ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా

23. ‘భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో ‘జనగణమన’కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్

25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర

26. 2017కి గాను ‘ద హ్యూగో అవార్డు’ పొందిన నవల ‘ద ఒబిలిస్క్ గేట్’ రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్

28. కుష్టు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన ‘రూత్‌ఫౌ’ని ఏ దేశంలో మరో ‘మదర్ థెరిసా’గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. ‘దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన’లో భాగంగా కేంద్రం ప్రారంభించిన ‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. SATH(సస్టైనయిబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అస్సోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్

33. SATH కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం ‘సంకల్ప్ సె సిద్ధి’ అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా

36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)

37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను ‘ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు’కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. 17 దేశాలు పాల్గొన్న ‘హార్ట్ ఆఫ్ ఆసియా’ 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. భారత్‌లో తొలిసారి ‘విపత్తు నిర్వహణ సంస్థ’ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)

41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన ‘టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం’లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

		13) డి	21) బి	29) డి	37) డి
1) సి	7) బి	14) డి	22) ఎ	30) సి	38) డి
2) బి	8) డి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
3) ఎ	9) సి	16) బి	24) సి	32) సి	40) ఎ
4) డి	10) డి	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
5) ఎ	11) ఎ	18) డి	26) బి	34) బి	42) సి
6) బి	12) బి	19) డి	27) బి	35) సి	43) డి
		20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్సలో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్ల ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India
Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64

2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5

3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27

4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం

5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం

6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ

7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్

8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అస్సోం డి) పశ్చిమ బెంగాల్

9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు

10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ

11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు

12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950

13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్

15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక

16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు

18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983

19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68

20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002

21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ

22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు

23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి

24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి

25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్

27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో

28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్

29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి

30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్‌వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున

31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్

32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం

33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు

34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప

35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు

36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ

37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప

38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్

39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్

40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com



సదస్సులో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ కోదండరాం

దసరా తర్వాత మరో ఉద్యమం

- ఒక్కడి వల్లే తెలంగాణ రాలేదు
- ప్రశ్నించే హక్కు అందరికీ ఉంది.
- ఏఐవైఎఫ్ నిరుద్యోగ సదస్సులో జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం

ఖమ్మం అర్బన్: పూర్తిస్థాయి ఉద్యోగాల భర్తీ డిమాండ్‌తో దసరా పండుగ తరువాత మరో ఉద్యమం చేపడతామని జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన నిరుద్యోగ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కూరుకు పోవటంతో యువకులు ఉద్యోగాలకే ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. అయితే యువత అర్హతలకు తగిన ఉద్యోగాలు దక్కటం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు డిమాండ్లలో ప్రధానమైన నియామకాలు ఆశించిన స్థాయిలో లేక పోవటంతో నిరుద్యోగ యువత ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఉద్యోగాల కల్పన విషయంలో ప్రశ్నించినందుకే ప్రభుత్వం తమ యాత్రను అడ్డుకుందన్నారు. అయినా దసరా తరువాత మరోసారి ఉద్యమం చేపడతామన్నారు. ఇందుకోసం తమతో కలిసివచ్చే పార్టీలు, అభ్యుదయ శక్తులతో చరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్లపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగులపై లేదని ఆరోపించారు. మిషన్ కాకతీయ భగీరథ, తదితర పథకాలు, ఇసుక రీచ్‌లలో కమిషన్లు ఎలా దక్కుతాయా..? అన్న ఆలోచన తప్ప నిరుద్యోగుల సమస్యను పట్టించుకోవటం లేదన్నారు.

ప్రత్యేక రాష్ట్రం ప్రజలందరూ పోరాడితేనే దక్కిందన్నారు. తెలంగాణ కోసం అనేక మంది వీరులు ఆత్మబలిదానం చేసిన సంగతి మరువరాదన్నారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నించే హక్కు అందరికీ ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఫలాలు ఉద్యమ వీరులందరికీ చెందాలన్నారు. ఇందులో భాగంగా ఉద్యోగ నియామకాలు తక్షణం చేపట్టాలన్నారు. ఉద్యోగ ఖాళీలను త్వరలో భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ ఖాళీలకు ముఖ్యమంత్రి ప్రకటనకు పొంతన లేదన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల వరకు ఉద్యోగ ఖాళీలు ఉండగా ముఖ్యమంత్రి ఇరవైరెండు వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేయనున్నట్లు ప్రకటించారన్నారు. ప్రభుత్వం తక్షణం ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేసి ఏ నెలలో ఏ ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నారో స్పష్టం చేయాలన్నారు. ప్రైవేటు సంస్థల్లో స్థానిక రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలతో పాటు ప్రభుత్వం ఉపాధి కల్పన లక్ష్యంగా ఆర్థిక విధానాలు రూపొందించుకోవాలన్నారు.

ప్రభుత్వం మెడలు వంచాలి: పువ్వాడ

నిరుద్యోగ యువత ఐక్యంగా పోరాడి ప్రభుత్వం మెడలు వంచాలని సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగాల విషయంలో ఏమాత్రం శ్రద్ధ చూపటం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. సదస్సులో సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మారపాక అనిల్, జిల్లా అధ్యక్షుడు అబ్బూరి మహేష్, జిల్లా కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్, సీపీఐ నాయకులు పోటు కళావతి, తదితరులు పాల్గొన్నారు.

వేగంగా బీటీపీఎస్ పనులు

- జోరుగా చిన్న బాయిలర్ నిర్మాణం
- తరచూ అధికారుల సందర్శన

పినపాక: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భద్రాద్రి థర్మల్‌పవర్‌ప్లాంటు, నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. పర్యావరణ అనుమతులు లేక ఏడాదిన్నర పాటు ప్లాంటు పనులు నిలిచిపోయిన విషయం విదితమే. మూడు నెలలక్రితం కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ పర్యావరణ అనుమతులు ఇవ్వగా తిరిగి పనులను ఆరంభించారు. 1080 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించే ప్లాంటుకు ప్రభుత్వం రూ.7,500కోట్లు మంజూరు చేసింది. నిర్మాణ బాధ్యతను భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ సంస్థకు అప్పగించింది. బీహెచ్‌ఈఎల్ టెండర్లు నిర్వహించగా కన్వర్ కన్‌స్ట్రక్షన్, బ్రిడ్జి అండ్ రూఫ్ సిస్‌కాన్, స్లిప్‌కోపహార్‌పుర, సృష్టి, శ్రీ విజయ, ఇండిలెవల్ తదితర సంస్థలు పనులు దక్కించుకున్నాయి. వివిధ విభాగాల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతుండగా వివిధ విభాగల నిర్మాణానికి లక్షల టన్నుల ఉక్కు దిగుమతి చేశారు. చిమ్నీలు రెండు, బాయిలర్, 1,2,3 యూనిట్ పనులు వేగంగా సాగుతున్నాయి. స్విచ్ యార్డ్, పవర్ హౌస్ పనులు ముమ్మరం చేశారు. లోడింగ్, అన్‌లోడింగ్ పనులను పెద్ద పెద్ద మిషన్‌లు, పొక్లెయిన్స్, క్రైన్లు సహాయంతో చేపడుతున్నారు. ప్లాంటు లెవలింగ్ కోసం లక్షలాది టన్నుల మట్టిని తవ్వి బయటకు తరలిస్తున్నారు. కొన్ని విభాగాల్లో పగలు, రాత్రి పనులు సాగుతున్నాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికి ఒక యూనిట్‌లో విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభించాలనే లక్ష్యంతో అధికార యంత్రాంగం పని చేస్తున్నారు.

కొనసాగుతున్న చిమ్నీ పనులు


అధికారుల సందర్శన

బీటీపీఎస్ నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోగా టీఎస్ జెన్కో యంత్రాంగం తరచూ కర్మాగరాన్ని సందర్శిస్తూ పనులు వేగ వంతం కోసం కృషి చేస్తోంది. గత నెలలో జెన్కో సీఎండీ ప్రభాకర్‌రావు నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించగా ప్రాజెక్టు డైరెక్టరు రాధాకృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్‌లు సందర్శించి పనులను పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు బీహెచ్‌ఈఎల్ అధికా రులతో మాట్లాడుతూ ప్రాజెక్టు పను లనుముందుకు తీసుకెళ్తున్రాడు. జెన్కో ఎస్సీ నాగేశ్వరారవు ఈఈ రవీందర్ రావు, పలువురు అధికారులు స్థానికంగా ఉంటూ పనులను పరిశీలిస్తూ పనుల వేగాన్ని పెంచుతున్నారు.

మరోసారి నై..!?

- రామాలయ ప్రాంగణంలో వివాహానికి నిరాకరణ
- ఏపీ జంటకు చేదు అనుభవం
- కోదండ రామాలయంలో వివాహం చేసుకున్న వధూవరులు

భద్రాచలం: ఇటీవల హైదరాబాద్‌కు చెందిన వధూవరులను భద్రాద్రి రామాలయ ప్రాంగణంలో వివాహం చేసుకునేందుకు అనుమతించని దేవస్థానం అధికారులు తాజాగా మరోసారి ఏపీ నుంచి వచ్చిన జంటకు వివాహం చేసుకునేందుకు నిరాకరించడంతో వారు మనో వేదనకు గురయ్యారు. ఏపీలోని కర్నూలుకు చెందిన నరేష్‌బాబు-శివ పార్వతి వధూవరులు భద్రాద్రి రామయ్య సన్నిధిలో పెళ్లి చేసుకుందామని బుధవారం వచ్చారు. ఈ సమయంలో రామాలయ ప్రాంగణంలో వివాహం చేసుకునేందుకు వారు దేవస్థానం అధికారులను సంప్రదించగా ఇక్కడ కుదరదు.. తానీషా కల్యాణ మండపానికి వెళ్లాలని సూచించినట్లు తెలిసింది. దీంతో వారు తానీషా కల్యాణ మండపానికి వెళ్లగా అక్కడ రూ.2,500 కడితే పెళ్లి చేసుకోవచ్చు అని సమాధానం ఇవ్వడంతో వారు అంత మొత్తం తాము చెల్లించలేమని వాపోయారు. ఈ క్రమంలో తహసీల్దారు కార్యాలయం సమీపంలోని కోదండ రాముని ఆలయాన్ని ప్రత్యామ్నాయంగా ఎంచుకొని వివాహం చేసుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ బాబు శివపార్వతి బంధువుల మాట్లాడుతూ తాము భద్రాద్రి రామయ్య సన్నిధిలో పెళ్లి చేసుకోవా లని వచ్చామని, కాని ఇక్కడి అధి కారులు సరైన సమాధానం ఇవ్వలేదని వాపోయారు శ్రీరామ చంద్రుని వద్ద మా వివాహాన్ని చేసుకుందామని వస్తే దేవస్థానం అధికారులు వ్యవహరించిన తీరు తమను ఎంతో మనస్థాపానికి గురి చేసిందని వారు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో భద్రాద్రి దేవస్థానం ఈవో కె.ప్రభాకర శ్రీనివాస్ రామాలయ ప్రాంగణంలో వివా హాలను అనుమతించకపోవడం సంచలనం చర్చనీయాంశం కాగా భక్తులు అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రామయ్య సన్నిధిలో వివాహం చేసుకుందామని వస్తున్న వారిని అధికారులు వివిధ కారణాలతో అనుమతించకపోవడం సమంజసం కాదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.


కోదండ రామాలయంలో వివాహం చేసుకున్న జంట

నేడు ఖమ్మంలో పైసా వసూల్ ఆడియో ఆవిష్కరణ

ఖమ్మం సాంస్కృతికం: సినీ హీరో నందమూరి బాలకృష్ణ నటించిన పైసా వసూల్ ఆడియో ఆవిష్కరణకు ఖమ్మం గుమ్మం వేదికయింది. గురువారం ఖమ్మంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సాయంత్రం ఆరు గంటలకు ఈ ఆడియో ఆవిష్కరణ జరగనుంది. నందమూరి బాలకృష్ణ నటించిన 101వ చిత్రమిది. భవ్య క్రియేషన్స్ నిర్మించిన చిత్రానికి నిర్మాత ఆనంద్ ప్రసాద్, దర్శకుడు పూరీ జగన్నాధ్, క్రిష్, హీరో బాలకృష్ణ, హీరోయిన్ కైరా అద్వానీ, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ రానున్నారు. నటుడు ఆలీ, శ్రీముఖి యాంకరింగ్ చేయనున్నారు. కలకత్తా, బొంబాయి కళాకారులచే ప్రత్యేక ఆకర్షణగా నృత్యాలు ప్రదర్శించనున్నారు. ఆడియో ఆవిష్కరణకు ప్రత్యేకంగా భారీ ఏర్పాట్లు చేశారు. సినీ తారాగణంతోపాటు సాంకేతిక వర్గం ఈ ఆడియో ఆవిష్కరణకు హాజరుకానున్నారు. తొలిసారి ఖమ్మంలో ఆడియో ఆవిష్కరణ జరుగుతుంది. జిల్లా పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు రవిచంద్ర, ఆదిత్య థియేటర్ యజమాని కాంపాటి పిచ్చయ్య ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించారు.


పైసా వసూల్ ఆడియో ఆవిష్కరణకు సిద్ధమవుతున్న వేదిక


ఏర్పాట్లు పరిశీలిస్తున్న వద్దిరాజు రవిచంద్ర

పీఆర్‌సీ బకాయిలు రాని వారు వివరాలు ఇవ్వండి

పాల్వంచ టౌన్: విశ్రాంత ఉద్యోగుల్లో పీఆర్‌సీ బకాయిలు రాని వారు వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని ఆ సంఘ బాధ్యుడు కట్టా రామలింగేశ్వరరావు అన్నారు. బుధవారం సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 9 నెలలుగా పెండింగ్ పడిన పీఆర్‌సీ బకాయిలు రాని వారు తమ ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్, మొదటి పేజీ నకళ్లను జిల్లా ట్రెజరీ కార్యాలయంలో అందజేయాలని కోరారు.అదేవిధంగా పీఆర్‌సీ ఫారం తీసు కోని వారు అసోసియేషన్ కార్యాలయంలో తీసుకోవాల్సిందిగా పేర్కొన్నారు.

పేదల లబ్ధికి ప్రభుత్వ పథకాలు

ఎమ్మెల్యే జలగం వెంకటరావు ● 55 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్‌ల పంపిణీ

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: పైదప్రజల కు లబ్ధికే ప్రభుత్వ పథకాలని ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగమని ఎమ్మెల్యే జలగం వెంకటరావు అన్నారు. పాల్వంచ ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం 55 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ పథకాలు సక్రమంగా కొనసాగేందుకు అధికారులు అంకిత భావంతో పని చేయాలని, అలాగే లబ్ధిదారులు కూడా వాస్తవ ధృవీకరణ పత్రాలు అందించి సహకరించాలన్నారు. వివాహ ఖర్చులకు అందించే నగదు రూ.51వేల నుంచి 2017 ఏప్రిల్ మాసం అనంతరం జరిగిన వివాహాలకు రూ.75,116లు పెంచి ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 55మంది లబ్ధిదారుల్లో ఏడుగురికి రూ.75,116లు, 48 మందికి రూ.51వేలు ఇచ్చామన్నారు. కల్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాల దరఖాస్తులు అందిన 45 రోజుల్లోగా పరిష్కరిస్తున్నా మ న్నారు. పొరపాట్లు జరిగినా జాప్యం జరిగినా తన దృ ష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్ర మంలో పాల్వంచ ఎంపీపీ భూక్యా అరుణ, తహసీల్దార్ గనియా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ధన్‌సింగ్ పాల్గొన్నారు.



షాది ముబారక్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జలగం



రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న దృశ్యం

క్రమబద్ధీకరణ వేగవంతం చేయండి

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల పట్టాల క్రమబద్ధీకరణ చేయడానికి 171 జీవో జారీ చేసిందని, ఈ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే జలగం కోరారు. కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం క్రమబద్ధీ కరణ పట్టాల పంపిణీ కోసం రిగిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్రనాథ్, మునిసిపల్ కమిషనర్ సఫీ ఉల్లా, తహసీల్దార్ అశోక చక్రవర్తి, రెవెన్యూ, మునిసిపల్ సర్వే అధికారులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి డ్రెయినేజీ పరిశీలన

పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి డ్రెయినేజీ మరమ్మతు పనులను ఎమ్మెల్యే బుధవారం పరిశీలించారు. ఇటీవల వర్షాలకు నీరు నిలిచి పోవడం దుర్గంధం వెదజల్లుతూ ప్రజలు ఇబ్బంది పడటంతో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని జాతీయ రహదారులు, మునిసిపాలిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. పనులు వేగవంతంగా చేయాలని అధికారులను కోరారు.

ధ్రువీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

మీ సేవా ద్వారా జారీ చేస్తున్న ధృవీకరణ పత్రాల ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయంలో మీ సేవ ద్వారా జారీ చేస్తున్న ధృవీకరణ ప్రక్రియను బుధవారం పరిశీలించారు. గడువులోగానే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధృవీకరణ పత్రానికి ఎన్ని రోజుల సమయం పడుతుందో వివరాలు బోర్డుపై రాయించి ప్రదర్శించాలన్నారు.

కిక్‌బాక్సింగ్ క్రీడాకారిణీని అభినందించిన క్రీడల మంత్రి

కొత్తగూడెం టౌన్: బెంగుళూరులో ఈనెల 15నుంచి17 వరకు జరుగుతున్న జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్ చాంపీయన్ పోటీలకు ఎంపికైన కొత్తగూడెం త్రీఇంక్లైన్‌కు చెందిన పి.నిహారికను మంగళవారం ఎక్సైజ్, క్రీడల శాఖమంత్రి పద్మారావు అభినందించినట్లు కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పి.కాశీహుస్సేన్ బుధవారం తెలిపారు. పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న నిహారిక కిక్‌బాక్సింగ్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని పథకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి పేరుతేవాలని మంత్రి ఆకాంక్షించినట్లు కాశీహుస్సేన్ తెలిపారు.

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: జయ జానకీ నాయక
- పరమేశ్వరి: లై
- విశ్వరూప: వాసుకి
- మహేశ్వరి: నేనే రాజు.. నేనే మంత్రి

పాల్వంచ

- వెంకటేశ్వర జయ జానకీ నాయక
- వేణుగోపాల్ నేనే రాజు.. నేనే మంత్రి
- శాంతి లై

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్ధన్ 8008553195
బుధవారం డ్యూటీ డాక్టర్
మాలతీక్రిష్టిన

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 14న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 21న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)			
టమోట	50	క్యాబేజీ	30
పచ్చిమిర్చి	50	ఉల్లిగడ్డలు (రైతుబజారు)	32
వంకాయ	40	గోరుచిక్కుళ్లు	30
బెండకాయ	40	చామగడ్డ	50
కాకరకాయ	40	అలుగడ్డ	20
బోడకాకర	180	క్యారెట్	80
బీరకాయ	30	తెల్లవంకాయ	30
దొండకాయ	15	తోటకూర	4
చిక్కుళ్లు	40	కొత్తిమీర	20
దోసకాయ	20	చుక్కకూర	3
సొరకాయ	12	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

రైతులందరికీ పట్టాలివ్వాలి: రైతుసంఘం

సుజాతనగర్: రైతులందరికీ సాదా బైనామాల పట్టాలు అందించాలని తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కున్సోతు ధర్మా డిమాండ్ చేశారు. బుధవారం సుజాతనగర్ తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 2014 జూన్ రెండో తేదీలోపు భూముల లావాదేవీలపై రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తానని ప్రకటించింది. దీనిని అనుసరించి ఆరు వేలమంది రైతులు మీ సేవా ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు. తూతు మంత్రంగా ఊరికి 50, లేదా 100 పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారఇ విమర్శించారు. పాస్ పుస్తకాలు లేకపోవడంతో బ్యాంక్‌లు అప్పులు ఇవ్వకపోవడం వల్ల ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చి రైతుల అప్పుల్లో కూరుకుపోతున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని కోరారు. ఈఈని కోసం ఈనెల 21న సుజాతనగర్‌లో ర్యాలీ నిర్వహించి ధర్నా చేయనున్నామని రైతులు, మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సుజాతనగర్ మండల కార్యదర్శి గూని అప్పారావు, కాట్రాల తిరుపతిరావు, గండమాల భాస్కర్, వీర్ల సత్యం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కున్సోతు ధర్మా

కస్తూర్బాలో పాఠశాలలో వైద్యశిభిరం

జూలూరుపాడు: జూలూరుపాడులోని కస్తూర్బా పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు శ్రీధర్ బాలికలకు పరీక్షలు నిర్వహించారు. 14 మంది జ్వరంతో భాదపడుతు న్నట్లు గుర్తించి రక్తనమూనాలను సేకరిం చారు. ఉచితంగా మందు బిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యాదులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రతపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం రాణి, పాఠశాల ప్రత్యేకాధికారి ఎం.పద్మజ పాల్గొన్నారు.

డాక్టర్ వినోద్‌కు అభినందనలు

పాల్వంచ టౌన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఆర్‌బీఎస్‌కే కో-ఆర్డినేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ పోటు వినోద్ కుమార్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుక్నుందుకు కమ్మ సేవా సంఘం బుధ వారం అభినందనలు తెలిపింది. అభినం దనలు తెలిపిన వారిలో పాల్వంచ కమ్మ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రావూరి నాగేశ్వరరావు, సామినేని కోటేశ్వరరావు, సంఘ నాయకులు కట్టా రామలింగేశ్వరరావు, సీహెచ్‌వీవీ. చలపతిరావు, వాసిరెడ్డి రామ కృష్ణ, వంకాయలపాటి మురళీ, అక్కినేని నెహ్రూ, సంక్రాంతి రవి, పి.నర్సింహారావు, ఎన్. చందర్‌రావులు అభినందించారు.

‘స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ తెలంగాణ’ లావణ్యకు సన్మానం

కొత్తగూడెం టౌన్: హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కొత్తగూడెం నేతాజీ వ్యాయామ శాలకు చెందిన లావణ్యగౌడ్ స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ తెలంగాణ టైటిల్‌ను కైవసం చేసుకుని రూ.30వేల నగదు బహుమతిని అందుకున్నారు. ఈమేరకు బుధవారం భద్రాచలంలో క్రీడాకారుల ఆధ్వర్యంలో ఘనంగా ఆమేను సన్మానించారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ.. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక పథకాలు సాధించి జిల్లాకు రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ మన్నాన్, చైర్మన్ కూచన కృష్ణారావు, సహాయకకార్యదర్శి వి.నరేష్, ఎండి.అబ్బాస్, జీవి రాంరెడ్డి, ఎస్ శ్రీనివాసరావు, అబ్దుల్ ఫరూఖ్, వి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



క్రీడాకారిణి లావణ్యను అభినందిస్తున్న క్రీడాకారులు

డాక్టర్ ఝాన్సీని పరామర్శించిన జడ్పీ చైర్‌పర్సన్ కవిత

కొత్తగూడెం టౌన్: కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు ఝాన్సీని బుధవారం జడ్పీ చైర్‌పర్సన్ గడిపెల్లి కవిత పరామర్శించారు. డాక్టర్ ఝాన్సీ త్వరగా కోలుకుని తిరిగి ప్రజలకు వైద్యం అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే కూనంనేని పరామర్శ: చికిత్స పొందుతున్న పట్టణానికి చెందిన ప్రముఖ ప్రసూతి వైద్యురాలు మద్దికాయల ఝాన్సీని బుధవారం మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పరామర్శించారు. త్వరలో కోలుకుని పట్టణ, పరిసర గ్రామాలకు వైద్య సేవలు కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

● వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్

జూలూరుపాడు: అన్ని వర్గాల ప్రజలకు చేయూత నందించి వారి సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం పాటు పడుతోందని వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని కరివారిగూడెం, జూలూరుపాడు గ్రామాలకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవులకు గొర్రెల పంపిణీ, నాయి బ్రాహ్మణులకు క్షౌర శాలలు, రజకులు ఇస్రీ దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు రుణ సౌకర్యాన్ని అందజేస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి పారదర్శకంగా రుణాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి వస్తే లక్ష ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ మూడున్నరేళ్ళలోనే 1.70 లక్షల ఉద్యోగాలను కల్పించారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జక్కని స్వర్ణ, ఎంపీపీ మూడు చిట్టిబాబు, వైస్ ఎంపీపీ కొడెం సీతాకుమారి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చావా వెంకటరామా రావు. కొమ్మిన్ని పాండురంగారావు, డి.నాగేశ్వర రావు, చిట్టిబా బు, గోవర్ధన్, జగన్ నున్నా రంగారావు తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేస్తున్న వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్

జ్వర పీడితులతో కిటకిటలాడిన పీహెచ్‌సీ

జూలూరుపాడు: మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు విష జ్వరాల భారిన పడటంతో బుధవారం వైద్య సేవలను పొందేందుకు జూలూరుపాడులోని పీహెచ్‌సీకి అధిక సంఖ్యలో వచ్చారు. దీంతో జ్వర పీడతులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కిటకిటలాడింది. పాపకొల్లు, గుండెపూడి, పడమటనర్సాపురం, వినోభానగర్, బేతాళ పాడు, జూలూరుపాడు పంచాయతీల్లోని ప్రజలుజ్వరాలు, ఒళ్ళు నొప్పులతో బాద పడుతున్నట్లు తెలిపారు. సుమారు 100 మందికి పైగా రోగులు వైద్య చికిత్సలు చేయించుకున్నట్లు సిబ్బంది తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని పోస్టల్ సిబ్బంది సమ్మె

జూలూరుపాడు: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐజీడీఎస్‌యూ యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా జూలూరుపాడు ఉప తపాలకార్యాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పలువురు సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహ జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలు చేయాలనీ, జీడీఎస్‌లకు ఎనిమిది గంటల పని కల్పించి సివిల్ సర్వెంటు హోదా కల్పిం చాలనీ, టార్గెట్ల పేరుతో జీడీఎస్ సిబ్బందిపై చేపడుతున్న వేదింపులను మానుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో ఓ మోస్తారు వర్షం

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతోపాటు పలు మండలాల్లో ఓ మోస్తారువర్షం కురిసింది. దీంతో పంటలు, చేలు, తోటల్లో నీరు చేరి రైతులకు అనుకూలంగా వర్షం కురిసినట్లయింది. దీంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ ఏడాది వర్షాలు పత్తి రైతులు ఆశించిన రీతిలో వర్షాలు కురవడంతో వారి మోముల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. అలాగే పట్టణంలో వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పలు చోట్ల ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనాదారులకు ఇబ్బంది ఎదురైంది.

పురపాలకంలో మొబైల్ సేవలు ప్రారంభం



యాప్ గురించి తెలియజేస్తున్న ఇన్‌చార్జ్ కమిషనర్ భాస్కర్ గౌడ్

పాల్వంచ టౌన్: పట్టణ ప్రజలకు ఇక నుంచి తమ పనులను పూర్తి చేసుకునేందుకు మొబైల్ సేవలను ప్రారంభిస్తున్నట్టు మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ భాస్కర్ గౌడ్ బుధవారం తెలిపారు. కార్యాలయంలో యాప్ సేవలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. సమస్యలపై ఇక నుంచి మునిసిపాలిటీ ఏర్పాటుచేసిన వెబ్‌సైట్ ద్వారా మీ మొబైల్ నుంచి అధికారులకు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. మీరిచ్చిన ఫిర్యాదులకు సంబంధిత అధికారి నుంచి తిరిగి మీ మొబైల్‌కు ఆ పని ఎప్పుడ వుతుందనే సమాచారం ఎస్ఎంఎస్ ద్వారా అందుతుందన్నారు. అలాగే నీటి, ఆస్తి పన్నులు కూడా ఈ విధానం ద్వారా చెల్లించుకోవచ్చన్నారు. ప్రజలు ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని పనులను ఇంటి వద్ద నుంచి చేసుకునేందుకు అవకాశముందన్నారు. కార్యక్రమంలో ఆర్‌వో ప్రకాష్, ఏఈ రాజేష్, సీనియర్ అసిస్టెంట్ ఎల్‌వీ. సత్యనారాయణ, చావా రవి, సిరాజ్, సిస్టమ్ మేనేజర్ రమేష్, టీపీఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండళ్లు అనుమతి తీసుకోవాలి: ఆర్డీవో

భద్రాచలం: భద్రాచలం డివిజన్‌లోని వినాయక చవితి ఉత్సవాల ను నిర్వహించే నిర్వాహక మండళ్లు రెవిన్యూ పోలీసు, పంచాయతీ అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని భద్రాచలం ఆర్డీవో శివనారాయణరెడ్డి అన్నారు. బుధవారం భద్రాచలం సబ్‌కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వినాయక చవితి ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి నిమజ్జన సమయంలో వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏ ర్పాట్లు చేయాలని, భద్రాచలంలో ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా ప్రణాళిక ప్రకారం వాహనాల పార్కింగ్ చేసి భక్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో రమాదేవి, ఇరిగేషన్ డీఈ రాములు, టెంపుల్ డీఈ రవీందర్, ఎక్సైజు సీఐ జయశ్రీ పాల్గొన్నారు.

చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్‌ను అందించాలి

జిల్లా వైద్య శాఖ సర్వేలైన్స్ అధికారి రమేష్

జూలూరుపాడు: క్షేత స్థాయిలో గుర్తించిన 15 ఏళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా వైద్య సిబ్బంది మీజిల్స్ రుబెల్లా వాక్సిన్‌ను అందించాలని జిల్లా వైద్య శాఖ సర్వేలైన్స్ అధికారి రమేష్ తెలిపారు. బుధవారం జూలూరుపాడు చంద్రుగొండ, ఎర్రగుంట, పెనగడప, సుజాతనగర్, పీహెచ్‌సీల పరిధిలోని సీహెచ్‌వోలు, హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్‌అసిస్టెంట్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయా పీహెచ్‌సీల్లో వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించి చేసిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఐదు పీహెచ్‌సీల పరిధిలో 9 నెలల నుంచి 15 ఏళ్ళ వయసు గల పిల్లలు 38,030 మంది ఉన్నారనీ, వారందరికి వ్యేక్సిన్ అందించేందుకు 602 కేంద్రాలను ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు వైద్య సిబ్బం ది వ్యాక్సిన్‌ను అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్ పోటు వినోద్, సీహెచ్‌వోలు పాపయ్య, వెంకటే శ్వరమ్మ, వెంకటేశ్వర్లు, అనంతరాములు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వైద్య శాఖ సర్వేలైన్స్ అధికారి రమేష్

ఆర్టీసీ గేటు వద్ద కార్మికుల ధర్నా

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని ఆర్టీసీ గేటు వద్ద టీఎస్ ఎంప్లాయిస్ యూనియన్(ఎఐటీయుసీ) ఆధ్వర్యంలో బుధవారం గేటు ధర్నా నిర్వహించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ యూనియన్ డిపో కార్యదర్శి ఎం.సుందరం మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ నుంచి వేతన సవరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు టిమ్ మిషన్లు కొత్తవి చెప్పించాలని అన్ని ఖాళీలు పూర్తి చేయాలని అన్నారు. సిక్ చేసిన కార్మికులకు చార్జి షీట్లు ఇవ్వడం శోచనీయమన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లపై పని భారం పెంచుతున్నారని, దానిని తగ్గించాల ని కోరారు. డిపోల్లో హైర్ బస్సుల పెంపుద ల ఆలోచన విరమించుకోవాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం భద్రాద్రి డిపో అధ్యక్షుడు కుమార్, కార్యదర్శి జి.సత్యనారాయణ, డిపో కోశాధికారి జీవీఆర్ ప్రసాద్, రాయప్ప, అనీల్‌కుమార్, రాజా, భగవాన్, ఈఎస్‌రావు, పీపీరావు, తిరుమలయ్య పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

'వ్యాపారులు ట్రేడ్ లైసెన్సులు పొందాలి'

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలో వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించే వ్యాపారస్థులు మునిసిపాలిటీ ద్వారా ట్రేడ్ లైసెన్సులు పొందాలని కమిషనర్ ఎం. రవిబాబు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో వ్యాపారులు గతంలో అనేకమార్లు విన్నపాలు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి ట్రేడ్ లైసెన్సులు పొందలేదన్నారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి - ఫిదా
లలిత్ కళామందిర్ - జయ జానకి నాయక
శ్రీ సీతారామ - నేనే రాజు నేనే మంత్రి

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ● లచ్చగూడెం గ్రామం సందర్శన



గ్రామస్థులతో కలిసి వీధులను పరిశీలిస్తున్న ఆశాలత

ఇల్లెందురూరల్: గ్రామాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతారని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అన్నారు. బుధవారం మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని యువత, మహిళలు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని చెత్తాచెదారాన్ని, మురుగు గుంతలను ఎప్పటికప్పుడు గ్రామస్థులే శుభ్రపరుచుకోవాలని, అప్పుడే రోగాలు దరిచేరవని సూచించారు. ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి, ఇంకుడుగుంత నిర్మించుకోవాలని కోరారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులకు గ్రామస్థుల సహకారం ఎల్లప్పుడు ఉండాలని సూచించారు. ఈ నెల 18న లచ్చగూడెంలో జరిగే హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కనకదుర్గ, పంచాయతీ కార్యదర్శి రజియా, రజినికాంత్, షర్మిల, గ్రామస్థులు పాల్గొన్నారు.

అనుబంధ సంఘాల బలోపేతానికి కృషి

● కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బాలశౌరి



మాట్లాడుతున్న బాలశౌరి

ఇల్లెందుటౌన్: రాష్ట్రంలో కాంగ్రెస్ అనుబంధ సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు ఎస్సీ సెల్‌రాష్ట్ర కన్వీనర్ బాలశౌరి, ఎస్టీ సెల్ జిల్లా కన్వీనర్ సాములు నాయక్ తెలిపారు. బుధవారం ఇల్లెందు కాంగ్రెస్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ సెల్‌ల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ కృషి మూలంగానే ఏర్పడిందన్నారు. రాష్ట్రం ఇస్తే టీఆర్‌ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తానన్న కేసీఆర్ అధికారం కోసం మాట తప్పాడని విమర్శించారు. రాష్ట్రంలో నియంతలాగా పాలన సాగిస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కల్లిబొల్లి మాటలతో రోజులు గడుపుతున్నాడని ఎద్దేవచేశారు. కాంగ్రెస్ రాష్ట్రంలో బలంగా మారుతుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఎస్‌కే. జానీ, నాయకులు చీమల వెంకటేశ్వర్లు, నందకిషోర్, అజ్మీర శ్రీను, జీవీ. భద్రం, కృష్ణ, పోశం వెంకటేశ్వర్లు, లాల్‌సింగ్, అనిత పాల్గొన్నారు.

టీకా తప్పనిసరిగా వేయించాలి

● టేకులపల్లిలో అవగాహన ర్యాలీ ● నేటినుంచి వేక్సిన్ కార్యక్రమం



ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

టేకులపల్లి: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు మిజిల్స్ రుబెల్లా టీకా తప్పనిసరిగా వేయించాలని వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం టేకులపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో గంట వరప్రసాద్ మాట్లాడుతూ చిన్నారుల్లో వ్యాధుల నిరోధానికి టీకా ఉపయోగపడుతుందన్నారు. 17 నుంచి సెప్టెంబర్ 25వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాలలో టీకా వేయడం జరుగుతుందన్నారు. చిన్నారులకు టీకా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సులానగర్ పీహెచ్‌సీ సీహెచ్‌వో ఆశాలత, హెచ్‌ఈవో హరికృష్ణ, హెచ్‌ఎస్ రాజు, హెచ్‌వీ రమణ, హెచ్‌ఏ రమేష్, ఉమేష్, ఎల్టీ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ. రెండు కోట్లతో అభివృద్ధి

● మునిసిపల్ చైర్‌పర్సన్ మడత రమ



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ వార్డులను సబ్‌ప్లాన్ నిధులు రూ. రెండు కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు మునిసిపల్ చైర్‌పర్సన్ మడత రమా, వైస్‌చైర్మన్ బాసశ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 9, 12వ వార్డుల్లో రూ. ఐదు లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటికే ప్లాన్, నాన్‌ప్లాన్ నిధులతో డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వార్డుల్లో సబ్‌ప్లాన్ నిధులు త్వరలోనే మంజూరవుతాయని, పట్టణాభివృద్ధే ధ్యేయమని వెల్లడించారు. ఇప్పటికే తగిన ప్రణాళికలు రూపొందించి నివేదికలు పంపినట్లు తెలిపారు. కూరగాయల మార్కెట్ నిర్మాణం కోసం రూపొందించిన ప్రణాళికలకు త్వరలోనే నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కమల్‌కోరి, రవినాయక్, రాంజీనాయక్, మునిసిపల్ కమిషనర్ రవిబాబు, డీఈ బోజ్యానాయక్, ఏఈ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలి



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఇల్లెందుటౌన్: స్వయం శిక్షణలతో ఉపాధి పొందుతూ మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలని సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు కందుకూరి సరళాదేవి పిలుపునిచ్చారు. బుధవారం ఇల్లెందు పట్టణంలోని ఆర్‌అండ్ఆర్ నిర్వాసిత కాలనీలో మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులకు సింగరేణి సేవా సమితి ద్వారా చేపడుతున్న ఉపాధి అవకాశాలను అందరూ సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఆరు నెలలు జరిగే శిక్షణకు తప్పక హాజరుకావాలన్నారు. కంప్యూటర్, మగ్గం వర్క్, బ్యూటీషియన్, స్పోకెన్ ఇంగ్లీష్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ సీహెచ్ లక్ష్మీనారాయణ, సేవా సమన్వయకర్తలు సత్యనారాయణపాసి, జమీలుద్దీన్, శిక్షకురాలు సంధ్యారాణి, సేవా సభ్యులు రోజారాణి, విజయలక్ష్మి, ఫాతిమా, పద్మ, వాణి, చండి కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

20న ఎన్ఐవోఎస్ పరీక్ష

ఇల్లెందురూరల్: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్(ఎన్ఐవోఎస్) పరీక్షలను ఈ నెల 20న నిర్వహిస్తున్నట్లు సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ గంగాధరణి రవి తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో గ్రామ కో ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. మండలంలోని ఎనిమిది పంచాయతీల్లో జరిగే ఎన్ఐవోఎస్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పరీక్షల మెటీరియల్‌ను గ్రామ కో ఆర్డినేటర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవాని, కృష్ణవేణి, రాజు, రుక్మాదేవి, స్వాతి, సుజాత, రాంబాబు పాల్గొన్నారు.

'సెలవు' పోస్టర్ ఆవిష్కరణ

టేకులపల్లి: టీఎస్‌సీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టడం కోసం పోస్టర్‌ను బుధవారం టేకులపల్లిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులునాగు, లక్ష్మణ్, నర్సింహారావు, విజయలోక్ష్మ, రాణీ, బిక్కులాల్, రామా, రాజు పాల్గొన్నారు.

'ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలి'

ఇల్లెందురూరల్: దళిత, గిరిజన మైనారిటీలతో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఈ నెల 23న ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ మాలమహానాడు సంఘం ఇల్లెందు మండల అధ్యక్షుడు కామవెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం చల్లసముద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దళితులపై హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పేరుమల్ల కృష్ణయ్య, బింగి వెంకన్న, సంపత్, వేమూరి మధు, రామల్ల మోహన్‌రావు, బల్లెం జాషువ, చిట్టయ్య, రంగయ్య, సమ్మయ్య, సారయ్య, గుల్లగట్టువెంకన్న, ముసుగుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫెన్సింగ్ ఏర్పాటు

బోటిగుంపు యువకులను అభినందించిన ఎంపీడీవో



ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఇల్లెందురూరల్: మండల పరిధిలోని రాఘబోయినగూడెం పంచాయతీ బోటిగుంపు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామ యువకులు శ్రమదానం చేసి పాఠశాల చుట్టూరా ఫెన్సింగ్(కంచె) ఏర్పాటు చేశారు. పాఠశాలకు ప్రహరి లేకపోవడంతో పశువులు, కుక్కలు నిత్యం పాఠశాలకు చొరబడుతున్నాయని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యువకులు గుర్తించి పాఠశాల అభివృద్ధికి కంకణం కట్టారు. గ్రామంలో ఉన్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ చెందిన నాయకులు ఈసాల సురేష్ ఆధ్వర్యంలో యువత తలోచేయి వేసి ఫెన్సింగ్ తీగను తీసుకొచ్చి బుధవారం స్వచ్ఛందంగా పాఠశాల చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీడీవో కనకదుర్గ, పంచాయతీ కార్యదర్శి రజినికాంత్, గ్రామ యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బీ. సుధాకర్, ఈ. శేఖర్, సిద్దబోయిన వంశీ, ఈసాల పాపారావు, ఈసం నాగార్జున, కొరివి భాస్కర్, పాయం అశోక్, శ్రీను పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా బోనాలు



ముత్యాలమ్మ ఆలయంలో పూజల దృశ్యం

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని 15, 22వ వార్డుల్లో బుధవారం ఘనంగా శ్రావణమాసపు బోనాల వేడుకలు నిర్వహించారు. 15వ వార్డులోని ముత్యాలమ్మ ఆలయంలో మహిళలు పూజలు నిర్వహించి భజనలు చేశారు. కౌన్సిలర్ సుదర్శన్‌కోరి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 22వ వార్డు దాసరిగడ్డలో మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలి వెళ్లి ముత్యాలమ్మతల్లికి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, కౌన్సిలర్ బదావత్ సరోజిని, రాంజినాయక్, టీఆర్‌ఎస్ నాయకులు సత్యనారాయణ, గణేష్, గందె సదానందం, ఎస్‌కే. జానీ, రాములు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.